
16లో..

# మల్లంపల్లి అభివృద్ధిలో శ్యామ్ రావు మార్క్...

మల్లంపల్లి అభివృద్ధికి నిధుల వరద....

సీసీ రోడ్లు.. రూ.1.70 కోట్లతో ఎంపీడీవో భవనం...

తాగునీరు, బోర్లకు భారీగా నిధులు...

సర్పంచ్ ల్యాద శ్యామ్ రావు చొరవతో అభివృద్ధి పరుగులు..

పారిశుధ్యం ... ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి...




వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 4, అక్టోబర్ 2026 | 16 పేజీలు



2 లో..

# ఎండ తీవ్రత... ఉక్క పోత

- బెంబేలెత్తుతున్న ప్రజలు
- పెరిగిన విద్యుత్ వినియోగం
- తగ్గుతున్న భూగర్భ నీటిమట్టం
- వాతావరణం లో మార్పుతో వరి పైర్లకు తెగుళ్లు
- లోటు వర్షపాతం నమోదు

**ప్రభాతవార్త,సుబేదారి :** ఎండలు దంచి కొడుతున్నాయి. ఉష్ణోగ్రతలు పెరుగుతుండడంతో ఉక్కపోత తీవ్రమైంది. ఉబ్బకు జనం బెంబేలెత్తుతున్నారు. వారం రోజుల క్రితం తుఫాను కు భూగర్భ నీటిమట్టం పెరిగి చెరువులు జలకలను సంతరించుకున్నాయి. వారం రోజులుగా తిరిగి ఎండలు దంచి కొడుతుండడంతో భూగర్భ నీటిమట్టం తగ్గడంతో పాటు ఉబ్బతీ వ్రత పెరిగింది. దీంతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఎల్ నినో ప్రభావం స్పష్టంగా కనిపిస్తుంది. తుఫాను రావడంతో రైతులు ఎంతో సంతోషించారు. వరిపైర్లకు సాగునీటి సమస్య ఉండదని భావించారు. తుఫాను రాక రైతుల్లో ఆశలను చిగురింప చేశాయి. ఆ తర్వాత పరిస్థితులు, వాతావరణం యధావిదంగా కొనసాగుతున్నడంతో కథ మొదటికొచ్చింది. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వాతావరణంలో మార్పుతో వరి పైర్లకు తెగుళ్లు సోకుతున్నాయి. అగ్గి తెగులు, దోమపోటు తదితర తెగుళ్లు సోకడంతో అన్నదాత నివారణ చర్యలను.. చేపట్టారు. ఇప్పటికే పెట్టుబడి పెరిగి అప్పుల పాలైన అన్నదాత తెగుళ్ల నివారణకు వివిధ రకాల మందులను పిచికారి చేస్తున్నడంతో పెట్టుబడి మరింత పెరుగుతుంది. దీంతో ఆందోళన చెందుతున్నారు. పరిస్థితులు ఇదేవిధంగా కొనసాగితే వరి పైర్లు ఎండిపోక తప్పదు. తద్వారా పంట దిగుబడి తగ్గి అన్నదాత తీవ్రంగా నష్టపోనున్నారు. ప్రస్తుతము సాగర్ ఎడమ కాలువ నీరు కూడా నిలిపివేశారు. రైతులు బోర్లు, వ్యవసాయ బావులు, చెరువులపై ఆధారపడ్డారు. వాటిల్లో కూడా నీటిమట్టం తగ్గుతుండడంతో ఆందోళన చెందుతున్నారు. ఇది ఇలా ఉండగా ఉష్ణోగ్రతలు పెరగడంతో విద్యుత్ వినియోగం కూడా పెరిగింది. కూలర్లు, ఫ్యాన్లు, ఏసీలు వినియోగిస్తున్నారు. ఈ క్రమంలో విద్యుత్ వినియోగం మరింత పెరిగి గృహజ్యోతి పథకం వర్తించని పరిస్థితులు నెలకొంటున్నాయి. లోటు వర్షపాతం నమోదు అయినట్లు అధికారులు పేర్కొంటున్నారు. మరో నెల రోజులు గడిస్తే వర్షాకాలం ముగుస్తుంది. ప్రస్తుతం నైరుతి రుతుపవనాలు ఆశాజనకంగా లేకపోవడంతో పంటలపై తీవ్ర ప్రభావం చూపుతుంది. అంతేకాకుండా గృహాలపై కూడా ప్రభావం చూపుతుంది. ఉష్ణోగ్రతల పెరుగుదల ఒక్క పోత కు జనం తట్టుకోలేకపోతున్నారు. ఈశాన్య రుతుపవనాలు సైతం అనుకున్నంతగా..

# చరిత్రకు సాక్ష్యంగా కోటగుళ్లు

## కాకతీయుల శిల్పకళకు అబ్బురపడిన గ్రూప్ 1 గ్రూప్ 2 అధికారులు






**గణపురం, అక్టోబర్ 3, ప్రభాతవార్త** నాటి కాకతీయుల చరిత్రకు సాక్ష్యంగా కోటగుళ్లు దేవాలయ సముదాయాలు నిలుస్తాయని శిక్షణ పొందుతున్న గ్రూప్ 1, గ్రూప్2 అధికారులు అన్నారు. గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధ చారిత్రక కట్టడం కాకతీయుల కళావైభవానికి ప్రతీకగా నిలిచిన శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లను హైదరాబాద్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి ..

# ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటరునమోదు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి


2లో..

జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : అర్హులైన పట్టభద్రులు ఫారం–18ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అన్నారు. శనివారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్‌హాల్లో వరంగల్–ఖమ్మం–నల్గొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ల జాబితాలో పట్టభద్రులైన ఓటర్లు ఓటరుగా నమోదు చేసుకోవడంపై గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో అదనపు కలెక్టర్ బెన్షాలోమ్‌తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా సమావేశం నిర్వహించారు.

# ఊపందుకున్న ఆర్టీసీ ఎన్నికల కోలాహలం


2లో..

బాణం గుర్తుకు ఓటు వేయాలని ఎమ్మెల్యే నాగరాజు, డిసిసి అధ్యక్షులు ఇనిగాల విస్తృత ప్రచారం

**ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :** టి జి ఎస్ ఆర్ టి సి లో ఈనెల తొమ్మిదో తారీఖున రాష్ట్రవ్యాప్తంగా జరగనున్న ఆర్టీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతు ప్రకటించిన తెలంగాణ..

# ఎండ తీవ్రత... ఉక్కపోత

మొదటి పేజీ తరువాయి..

అనుకూలంగా లేవని భారత వాతావరణ శాఖ అంచనా వేస్తుంది. మరో నెల రోజులు గడిస్తే వానకాలం పంటలు కోతకు వస్తాయి. పరిస్థితులను గమనిస్తే పంట దిగుబడి తగ్గే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. డిసెంబర్లో తిరిగి యాసంగి పంటల సాగు మొదలవుతుంది. 2027 ఫిబ్రవరి వరకు ఎల్ నినో ప్రభావం ఉంటుందని భారత వాతావరణ శాఖ పేర్కొనడంతో యాసంగి పంటలకు కూడా అనుకూల వాతావరణం ఉంటుందని రైతులు భావించటం లేదు. ఈ సంవత్సరం తీవ్ర వర్షాభావ పరిస్థితులు రైతులపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. ఈశాన్య ఋతుపవనాలు సైతం నవంబర్ చివరి వారంలో వెళ్లిపోతాయి. ఎల్ నినో ప్రభావం డిసెంబర్ నుండి అధికంగా ఉంటుందని వాతావరణ శాఖ పేర్కొనడంతో యాసంగి పంటల సాగు కూడా ఆశాజనకంగా ఉండదు. యాసంగి పంటలకు నీరు ఇచ్చే పరిస్థితులు కనిపించడం లేదు. తాగునీటి అవసరాల నిమిత్తం నీరు ఇచ్చేందుకు ప్రభుత్వము ప్రయత్నిస్తుంది. కానీ పంటలకు ఇవ్వడము కష్టతరంగా ఉంది. ముందు ముందు విద్యుత్ వినియోగం మరింత పెరగనుంది. ఇప్పటికే విద్యుత్ సరఫరా లో తరచుగా అంతరాయాలు ఏర్పడుతున్నాయి. ఎల్ నినో ప్రభావం మరింత తీవ్రమైతే విద్యుత్ సరఫరా కూడా ఇబ్బందిగా మారనుంది. భవిష్యత్తు కాలాన్ని తలచుకొని ఒకవైపు ప్రజలు మరోవైపు రైతులు ఆందోళన చెందుతున్నారు. ఏది ఏమైనాప్పటికీ వానాకాలం, యాసంగి సీజన్లలో రైతులకు ఇబ్బందులు తప్పవు. పంటల దిగుబడి తగ్గి నష్టపోయే పరిస్థితులు నెలకొంటున్నాయి.

# ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటరునమోదు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

మొదటి పేజీ తరువాయి..



ఈసందర్భంగా వరంగల్-ఖమ్మం -నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఓటర్ల జాబితాలో ఓటరుగానమోదు చేసుకునేందుకు ఎన్నికలసంఘం వెలువరించిన నియమ నిబంధనలు, దరఖాస్తు చేసేవిధానం, గడువు తదితర వివరాలను కలెక్టర్ రాజకీయపార్టీల ప్రతినిధులకు వివరించారు. ఈనేపథ్యంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాజకీయపార్టీల ప్రతినిధులు పట్టభద్రుల ఓటరునమోదు ప్రక్రియపై విస్తృతంగా అవగాహన కల్పించాలని, అర్హులైన పట్టభద్రులు నిర్ణీత గడువులోగా ఫారం-18 దరఖాస్తులు సమర్పించేలా సహకరించాలని తెలిపారు. 01-11-2026 నాటికి కనీసం 3సంవత్సరాల క్రితం డిగ్రీపూర్తి చేసిన అర్హత కలిగిన అభ్యర్థులు ఫారం-18 దరఖాస్తును ఏఈఆర్ఓలకు (లేదా) నియమిత అధికారికి సమర్పించాలన్నారు. దరఖాస్తుతో పాటు విద్యార్హతకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు, అవసరమైన ఇతరపత్రాలను జతచేయాలని సూచించారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలనుకునే వారు తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి అధికారిక వెబ్‌సైట్ సందర్శించవచ్చని తెలిపారు. పట్టభద్రుల ఓటరు జాబితాల నూతన తయారీ ప్రక్రియలో భాగంగా, ఇప్పటికే ఓటరు జాబితాలో పేర్లు ఉన్నవారుసైతం నిర్దేశిత విధానంప్రకారం తిరిగి దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. పాతఓటరు జాబితాలో పేరుఉండటం ఒక్కటే ప్రస్తుత ప్రక్రియలో నమోదుకు సరిపోదని, అర్హత కలిగిన ప్రతిపట్టభద్రుడు నిర్ణీతవిధానంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సమావేశంలో ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ శ్రీధర్, కాంగ్రెస్‌పార్టీ ప్రతినిధులు ఉడుత రవియాదవ్, భాస్కర్, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి రావెలరవి, బీజేపీపార్టీ ప్రతినిధి బి.జగదీష్, సీపీఎంపార్టీ ప్రతినిధి జోగుప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఊపందుకున్న ఆర్టీసీ ఎన్నికల కోలాహలం

మొదటి పేజీ తరువాయి..



ఆర్టీసీ వర్కర్స్ యూనియన్ కు బాణం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, హన్మకొండ డిసిసి అధ్యక్షులు ఇనగాల వెంకటరామిరెడ్డి శనివారం హనుమకొండలోని వరంగల్ 1, వరంగల్ 2 డిపోలను సందర్శించి విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా రెండు డిపోల్లో ఉన్న కార్మికులను కలిసి ఆర్టీసీ మనుగడ కాంగ్రెస్ పార్టీ తోనే అని, అతి త్వరలో విలీన ప్రక్రియ మొదలవుతుందని, ముఖ్యమంత్రి కి ఆర్టీసీ పై ప్రత్యేక దృష్టి ఉందని, పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఆర్టీసీ కార్మికులను పాతాళానికి తొక్కి వారి హక్కులను హరించిందని, కాబట్టి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన తెలంగాణ వర్కర్స్ యూనియన్ బాణం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కార్మికులను కోరారు. ఆర్టీసీ కార్మికుల చిరకాల వాంఛ అయిన ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియ అతి త్వరలోనే మొదలవుతుందని, కార్మికులందరూ అధైర్య పడకుండా ధైర్యంగా ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రాగుల రమేష్, ఎస్ డబ్ల్యూ ఎఫ్ నాయకులు నారగోని శ్రీనివాస్, ఉపేంద్ర చారి, టిఎంయు రీజినల్ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్ కె వై పాషా, సిహెచ్ జితేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు ఈ ఎస్ బాబు, రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్ వి గోపాల్, ఎలక్షన్ కమిటీ చైర్మన్ పి వేణుమాధవ్, రంజిత్ యాదవ్, వరంగల్ 2 డిపో కార్యదర్శి మూడు రమేష్, బండారు శ్రీనివాస్, వీరన్న, రెండు డిపోల గ్యారేజీ కార్మికులు,, మహిళా కార్మికులు పాల్గొన్నారు.

# పసర గ్రామసభలో పాలకవర్గానికి ప్రజల సెగ!

**రూ.13.50 లక్షల షట్టర్ బకాయిలు ఏం చేశారు..?**

**గుడి సమీపంలోని చికెన్ సెంటర్లపై మళ్లీ తీర్మానం.. లైసెన్సులు రద్దు చేయాలని డిమాండ్**

**వీధిదీపాలు, ఫ్లడ్‌లైట్లు, పారిశుద్ధం, ఆరోగ్య శిబిరాలపై నిలదీత**

**గోవిందరావుపేట, ప్రభాతవార్త:**

పసర గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహించిన గ్రామసభలో గ్రామ ప్రజలు పలు సమస్యలపై పాలకవర్గాన్ని, అధికారులను నిలదీశారు. గ్రామంలో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలు, పంచాయతీకి రావాల్సిన అద్దె బకాయిలు, గుడి సమీపంలో కొనసాగుతున్న చికెన్ సెంటర్లు, వీధిదీపాలు, పారిశుద్ధం, ఆరోగ్య శిబిరాల నిర్వహణపై ప్రజలు ప్రశ్నల వర్షం కురిపించారు.

### చికెన్ సెంటర్లపై మళ్లీ చర్చ.

పసర రామాలయం పరిసరాల్లో చికెన్ సెంటర్లు నిర్వహించడంపై గ్రామసభలో తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. గతంలో జరిగిన గ్రామసభల్లోనే రామాలయం సమీపంలోని చికెన్ సెంటర్లను తొలగించాలని తీర్మానం చేసినప్పటికీ ఇప్పటివరకు పూర్తిస్థాయిలో చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రజలు ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఈఓ సతీష్ మాట్లాడుతూ చికెన్ సెంటర్ల నిర్వాహకులకు నోటీసులు జారీ చేశామని, ఫిర్యాదులు స్వీకరిస్తామని తెలిపారు. ఆలయ పరిధిలో చికెన్ సెంటర్లు ఉండకూడదని, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించే చికెన్ సెంటర్ల లైసెన్సులపై కూడా చర్యలు తీసుకోవాలని గ్రామసభలో ప్రజలు కోరారు. అలాగే సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండేలా చికెన్ ధరలు నిర్ణయించాలని, ధరలను బహిరంగంగా ప్రదర్శించాలని గ్రామసభలో ప్రజలు కోరారు.

### రూ.13.50 లక్షల షట్టర్ బకాయిలు ఎక్క?

గ్రామపంచాయతీ పరిధిలోని షట్టర్ల నుంచి రావాల్సిన సుమారు రూ.13.50 లక్షల అద్దె బకాయిలు ఇప్పటివరకు ఎందుకు వసూలు చేయలేదని ప్రజలు ప్రశ్నించారు. గత గ్రామసభలో కూడా ఇదే అంశాన్ని ప్రస్తావించినప్పటికీ వసూళ్లలో పురోగతి కనిపించకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన ఎర్ర ధనమ్మ మాట్లాడుతూ ఇంటింటికీ వెళ్లి పన్నులు వసూలు చేస్తున్న విధంగానే పంచాయతీకి రావాల్సిన షట్టర్ అద్దె బకాయిలను కూడా ఎందుకు వసూలు చేయడం లేదని ప్రశ్నించారు. పంచాయతీ ఆదాయం పెరిగితేనే గ్రామాభివృద్ధికి నిధులు అందుబాటులోకి వస్తాయని, బకాయిలను వెంటనే వసూలు చేయాలని డిమాండ్ చేశారు.



దీనిపై ఈఓ సతీష్ స్పందిస్తూ షట్టర్ అద్దె బకాయిల వసూళ్ల బాధ్యత తనదేనని, బకాయిలను వసూలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని గ్రామసభలో తెలిపారు. గ్రామసభలో ప్రజల ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాల్సిన పరిస్థితి రావడం చర్చనీయాంశంగా మారింది.

### వీధిదీపాలు.. ఫ్లడ్‌లైట్లపై నిలదీత

గ్రామంలోని పలు ప్రాంతాల్లో వీధిదీపాలు పనిచేయకపోవడం, దసరా పండుగ సమీపిస్తున్నా అవసరమైన చోట్ల లైటింగ్ సదుపాయాలు లేకపోవడంపై ప్రజలు ప్రశ్నించారు. గతంలో ఎక్కడెక్కడ వీధిదీపాలు ఏర్పాటు చేశారు, ప్రస్తుతం ఎక్కడ పనిచేయడం లేదనే వివరాలను గ్రామసభలో అడిగారు. సంబంధిత అధికారులు వాటిపై వివరణ ఇచ్చారు. దసరా పండుగ సందర్భంగా గ్రామంలోని అన్ని వీధుల్లో అవసరమైన చోట్ల వీధిదీపాలు ఏర్పాటు చేస్తామని ఈఓ సతీష్ హామీ ఇచ్చారు. పసర చౌరస్తా ఫ్లడ్‌లైట్ల సమస్యతో పాటు గ్రామంలోని ఇతర వెలుతురు సమస్యలను కూడా పరిష్కరించాలని ప్రజలు కోరారు.

### ఆరోగ్య శిబిరాలు ఎక్కడ..?

పసర నాగారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఆరోగ్య శిబిరాలు సక్రమంగా నిర్వహించడం లేదని గ్రామసభలో ప్రజలు ఆరోపించారు. కొన్ని ప్రాంతాల్లో శిబిరాలు నిర్వహించినప్పటికీ అవసరమైన మందులు అందడం లేదని ప్రశ్నించారు. వర్షాలు, సీజనల్ వ్యాధుల నేపథ్యంలో డెంగీ, మలేరియా వంటి వ్యాధులపై ముందస్తు చర్యలు చేపట్టాలని కోరారు. గ్రామంలోని ప్రతి ఇంటినీ సర్వే చేసి జ్వరాలు, డెంగీ, మలేరియా లక్షణాలు ఉన్నవారిని గుర్తించాలని ప్రజలు కోరారు. రక్తపోటు, మధుమేహం వంటి సమస్యలున్న వారికి ఆశా కార్యకర్తల ద్వారా సంబంధిత ఉపకేంద్రాల్లో మందులు అందేలా చర్యలు తీసుకోవాలని గ్రామసభలో సూచించారు.

### పారిశుద్ధ్య కార్మికుల జీతాలు పెంచాలని తీర్మానం

గ్రామ పారిశుద్ధ్య నిర్వహణలో కీలకంగా పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు పెంచాలని గ్రామసభలో తీర్మానం చేశారు. గ్రామ పరిశుభ్రత కోసం పనిచేస్తున్న కార్మికులకు సరైన పారితోషికం అందించాల్సిన అవసరం ఉందని ప్రజలు పేర్కొన్నారు.

### తీర్మానాలకే పరిమితమా.. చర్యలు ఎప్పుడు?

పసర గ్రామంలో గత గ్రామసభల్లో తీసుకున్న పలు తీర్మానాలు అమలుకు నోచుకోకపోవడంపై ఈ గ్రామసభలో ప్రజల నుంచి తీవ్ర ప్రశ్నలు ఎదురయ్యాయి. ముఖ్యంగా ఆలయ సమీపంలోని చికెన్ సెంటర్ల తొలగింపు, షట్టర్ అద్దె బకాయిల వసూలు, వీధిదీపాలు, పారిశుద్ధం వంటి అంశాలపై ప్రజలు స్పష్టమైన చర్యలు కోరారు. గ్రామసభ అంటే కేవలం తీర్మానాలు చేసి ముగించే కార్యక్రమం కాదని, ప్రజల సమస్యలకు పరిష్కారం చూపాల్సిన వేదిక అని పలువురు పేర్కొన్నారు. గతంలో చేసిన తీర్మానాలపై తీసుకున్న చర్యల నివేదికను తదుపరి గ్రామసభలో ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు.

# చరిత్రకు సాక్ష్యంగా కోటగుళ్లు

మొదటి పేజీ తరువాయి..

కేంద్రంలో శిక్షణ పొందుతున్న 180 మంది గ్రూప్1 గ్రూప్2 అధికారుల బృందం శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ చారిత్రక విశిష్టతను తెలుసుకున్నారు. కాకతీయుల కాలం నాటి అద్భుత శిల్పకళ, ఆలయ నిర్మాణశైలి, రాతి శిల్పాల సౌందర్యాన్ని చూసి అబ్బురపడ్డారు. ఇంతటి అపురూపమైన చారిత్రక సంపదను చూసే అవకాశం కలగడం ఆనందంగా ఉందని, కోటగుళ్ల శిల్పసంపద అద్భుతమని కొనియాడారు. ఆలయ చారిత్రక విశిష్టతను సీనియర్ జర్నలిస్ట్ తాళ్లపల్లి యాదగిరి గౌడ్ అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట పర్యటక శాఖ నుండి సూర్యకిరణ్ , తాళ్లపల్లి యుగంధర్ గౌడ్, పురవస్తు శాఖ సెక్యూరిటీ నల్లగొండ రాజు గౌడ్ రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

# రైతు కుటుంబంలో విషాదం..

**-కరెంట్ షాక్‌తో యువకుడి మృతి**

**మరిపెడ, అక్టోబర్ 3, ప్రభాత వార్త:**



లోవోల్టేజీ సమస్యతో మోటార్ కనెక్షన్ మార్చేందుకు ప్రయత్నించిన ఓ యువ రైతు విద్యుదాఘాతానికి గురై వ్యవసాయ క్షేత్రంలోనే మృతిచెందాడు. ఈ ఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని గుర్రప్పతండా గ్రామపంచాయతీ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గుర్రప్పతండాకు చెందిన భానోత్ మహేందర్ (33) తనకున్న వ్యవసాయ భూమిలో సాగు చేసుకుంటూ భార్య, ఇద్దరు పిల్లలను పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలో శనివారం తన పొలానికి నీరు పెట్టేందుకు వ్యవసాయ క్షేత్రానికి వెళ్లాడు. కొంతకాలంగా అతడి పొలానికి అనుసంధానంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌పై అధిక భారం ఉండటంతో తరచూ లోవోల్టేజీ సమస్యలు తలెత్తుతున్నాయని స్థానికులు తెలిపారు. అధిక సంఖ్యలో మోటార్లు అనుసంధానం కావడంతో మోటార్లు తరచూ మరమ్మతులకు గురవుతున్నాయని చెప్పారు. దీంతో పంటకు నీరు అందక ఎండిపోయే పరిస్థితి ఏర్పడుతుందనే ఆందోళనతో మహేందర్ పక్కనే ఉన్న మరో ట్రాన్స్‌ఫార్మర్‌కు తన మోటార్ కనెక్షన్ మార్చేందుకు ప్రయత్నించినట్లు తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విద్యుత్ సరఫరా జరుగుతున్న సమయంలోనే కనెక్షన్ మార్చేందుకు ప్రయత్నించడంతో ఒక్కసారిగా విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే కుప్పకూలి మృతిచెందాడు. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపించారు. మృతుడికి భార్యతో పాటు మూడేళ్ల కుమారుడు, పదేళ్ల కుమార్తె ఉన్నారు. కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న మహేందర్ మృతితో ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడింది. విద్యుత్ సమస్యలను పరిష్కరించి రైతులు ప్రాణాలకు తెగించి మోటార్ కనెక్షన్లు మార్చే పరిస్థితి లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.




## కార్పొరేట్ దీటుగా సర్వాయిపేట బడి...

### కంప్యూటర్లు, ప్యానెల్ బోర్డులతో డిజిటల్ విద్య..!

**పలిమెల, అక్టోబర్ 3,ప్రభాతవార్త:**

గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలనే ఉద్దేశంతో సర్వాయిపేట గ్రామపంచాయతీ పరిధిలోని ప్రాథమిక పాఠశాలలో డిజిటల్ బోధనకు శ్రీకారం చుట్టారు.ఈ విద్యా సంవత్సరంలో పాఠశాలకు రెండు ఎల్ఈడి ప్యానెల్ బోర్డులు, మూడు కంప్యూటర్లు మంజూరయ్యాయి. వీటి సహాయంతో ఉపాధ్యాయులు విద్యార్థులకు డిజిటల్ పద్ధతిలో విద్యాబోధన అందిస్తున్నారు. సాంకేతిక హంగులతో కూడిన ఈ తరగతుల ద్వారా విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా, సంతోషంగా పాఠాలను నేర్చుకుంటున్నారు. ముఖ్యంగా చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు ఉపాధ్యాయులు తెలిపారు. కంప్యూటర్ విద్యను ఉపయోగించి పాఠాలు నేర్చుకునే విధానాన్ని ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా



గ్రామ సర్పంచ్ లంగారి రాజు, ఉపసర్పంచ్ కుమ్మరి శంకరమ్మ, సర్వాయిపేట యూత్ నాయకులు కుమ్మరి వెంకటేష్, మరియు మండల సీనియర్ నాయకులు బౌత్ రామ్ చందర్ పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో జరుగుతున్న డిజిటల్ బోధనా కార్యక్రమాలను, ఏర్పాట్లను వారు స్వయంగా పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న ఆధునిక విద్యపై వారు సంతోషం వ్యక్తం చేస్తూ, ఉపాధ్యాయుల కృషిని అభినందించారు.

## మీనాజీపేటలో ఓటర్ జాబితా సవరణపై అవగాహన కార్యక్రమం..

### ప్రత్యేక సమగ్ర పరిశీలనలో భాగంగా పత్రాల సేకరణ..

### పాల్గొన్న తహసీల్దార్ మరియు ప్రజాప్రతినిధులు

**మహాముత్తారం, అక్టోబర్ 3, ప్రభాతవార్త**

మహాముత్తారం మండలం నల్లగుంట మీనాజీపేట గ్రామంలో ప్రత్యేక సమగ్ర పరిశీలన (సర్) ప్రక్రియలో భాగంగా ఓటర్ జాబితా సవరణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నోటీసులు అందుకున్న ఓటర్ల నుంచి అధికారులకు అవసరమైన సంబంధిత పత్రాలను సేకరించడం జరిగింది. ఓటర్ జాబితాలో పారదర్శకతను




పెంచేందుకు మరియు అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించే లక్ష్యంతో అధికారులు ఈ ప్రక్రియను కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ డి. శ్రీనివాస్, సర్పంచ్ గంట ఉమా దేవేందర్ రెడ్డి, జీపీఓ రాజేష్, రెవెన్యూ సిబ్బందితో పాటు స్థానిక గ్రామ ఓటర్లు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల స్లాబ్ పరిమితి జీవోను రద్దు చేయాలి...

### కుల సంఘాల జేఏసీ డిమాండ్...

**కాటారం, అక్టోబర్ 3, ప్రభాతవార్త**

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా తెచ్చిన జీవో 352 నిరుపేద లబ్ధిదారులకు శాపంగా మారుతోందని కుల సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) జిల్లా చైర్మన్ పీక కిరణ్ ఆందోళన వ్యక్తం చేశారు. స్లాబ్ ఏరియా 750 చదరపు అడుగులు దాటితే బిల్లులు ఆపివేస్తామంటూ అధికారులు నోటీసులు ఇవ్వడాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. ఈ నేపథ్యంలో సమస్యను పరిష్కరించాలని కోరుతూ జిల్లా హౌసింగ్ డిపార్ట్మెంట్ అధికారులకు జేఏసీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. గ్రామీణ ప్రాంతాల్లో అత్యధికంగా ఉమ్మడి కుటుంబాలే ఉంటున్నాయన్నారు. ప్రభుత్వమిచ్చే ఐదు లక్షల రూపాయలకు లబ్ధిదారులు తమ స్వంత డబ్బులు లేదా అప్పులు కూడదీసుకుని బాల్కనీలు, మెట్లు వంటి అదనపు నిర్మాణాలు చేపడుతుంటే, ఇప్పుడు నిబంధనల పేరుతో బిల్లులు నిలిపివేయడం లబ్ధిదారులను మోసం చేయడమేనని అన్నారు.ఇళ్ల నిర్మాణం ప్రారంభించే సమయంలో ఈ ఆంక్షలు లేకపోవడంతో కాంట్రాక్టర్లతో ఒప్పందాలు జరిగాయన్నారు. అయితే, కొత్త నిబంధనల వల్ల అదనపు వ్యయం భరించలేక కాంట్రాక్టర్లు పనులను మధ్యలోనే వదిలేసి పారిపోతున్నారని, దీనివల్ల పేదలు ఆర్థికంగా తీవ్ర



ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయి పరిస్థితులను మానవీయ కోణంలో పరిశీలించి, జీవో 352 లోని కఠిన ఆంక్షలను సడలించాలని లేదా పూర్తిగా ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిలిపివేసిన బిల్లులను తక్షణమే విడుదల చేసి నిరుపేదల సొంతింటి కలను సాకారం చేయాలని కోరారు. కార్యక్రమంలో జేఏసీ కో కన్వీనర్ రామగిరి రాజు, పుల్యాల సురేష్ తదితరులు పాల్గొన్నారు

## ఉపాధి పనుల్లో పారదర్శకత ముఖ్యం...

### కాటారంలో 16వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక

### రూ. 3.79 కోట్ల ఉపాధి వ్యయంపై సమీక్ష..

### నిబంధనలు ఉల్లంఘించిన వారికి పెనాల్టీ విధింపు...

### సోమవారం నుంచి ప్రతీ గ్రామంలో కనీసం 100 మందికి ఉపాధి కల్పించాలని అధికారుల ఆదేశం

**కాటారం, అక్టోబర్ 3, ప్రభాతవార్త**

మండల ప్రజా పరిషత్ ప్రాంగణంలో శనివారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆధ్వర్యంలో 16వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదికను అత్యంత పారదర్శకంగా నిర్వహించారు. మండల పరిధిలోని 24 గ్రామ పంచాయతీల్లో చేపట్టిన ఉపాధి పనులకు సంబంధించి ఈ వేదికలో సమగ్ర సమీక్ష చేపట్టారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా డీఆర్డీఓ బాలకృష్ణ, ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి హాజరయ్యారు. సమావేశంలో డీఆర్డీఓ బాలకృష్ణ మాట్లాడుతూ... సోమవారం నుంచి ప్రతీ గ్రామంలో తక్కువలో తక్కువ



100 మందికి ఉపాధి పని కల్పించాలని స్పష్టం చేశారు. అలాగే ప్రతీ 40 మంది కూలీలకు కూలీ సైట్లలో మేట్లను గుర్తించాలని సర్పంచ్లు, పంచాయతీ కార్యదర్శులు, సాంకేతిక సహాయకులు, క్షేత్ర సహాయకులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ ప్రజావేదిక కార్యక్రమంలో అదనపు డీఆర్డీఓ సురేందర్, క్వాసీ దారా సింగ్, ఏపీడీ మంజులా దేవి, అంబుడ్స్మన్ శ్రీనివాస్, డీవీసీ రుబీనా బేగం, ఎంపీడీఓ అడ్డూరి బాబు, ఎస్ఆర్పీ నరేందర్, ఏపీఓ వెంకన్న, ఈసీ శ్రీకాంత్ తో పాటు 24 గ్రామాల సర్పంచ్లు, పంచాయతీ కార్యదర్శులు, సాంకేతిక సహాయకులు, క్షేత్ర సహాయకులు మరియు సామాజిక తనిఖీ బృందం సభ్యులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల అరెస్టు అప్రజాస్వామికం...

### జీవో 190ని వెంటనే అమలు చేయాలి...

### జిల్లా డిపిఎఫ్ నాయకుల డిమాండ్

**మహాముత్తారం, అక్టోబర్ 3, ప్రభాతవార్త**

గాంధీ జయంతి రోజున శాంతియుతంగా తమ న్యాయమైన డిమాండ్ల కోసం గాంధీభవన్కు వెళ్తున్న ఉపాధ్యాయులను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని డెమొక్రటిక్ టీచర్ ఫెడరేషన్ (డీటీఎఫ్ ) జయశంకర్ భూపాలపల్లి జిల్లా శాఖ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు శుక్రవారం డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు అశోక్, ప్రధాన కార్యదర్శి అయిత తిరుపతి శనివారం ప్రకటన విడుదల చేశారు. జీవో 317, జీవో 190ల అమలు కోరుతూ నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులను అడ్డుకుని, బేగంబజార్ పోలీస్ స్టేషన్లో నిర్బంధించడం ప్రభుత్వ అణచివేత ధోరణికి నిదర్శనమని వారు విమర్శించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తున్న ఉపాధ్యాయులపై పోలీసులు ఉక్కుపాదం మోపడం సరైన విధానం కాదని హితవు పలికారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి జీవో 190ని అమలు చేయాలని, ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలను పరిష్కరించి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి..

### విలాసాగర్, ఎంజేపీ బాయ్స్ హాస్టల్లో వైద్య శిబిరం నిర్వహణ

**కాటారం, అక్టోబర్ 3, ప్రభాతవార్త**



కాటారం మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని విలాసాగర్ గ్రామం మరియు స్థానిక ఎంజేపీ బాయ్స్ హాస్టల్లో వైద్యాధికారిణి డాక్టర్ ఎం. మోనిక ఆదేశాల మేరకు శుక్రవారం ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు, గ్రామ ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ఎలాంటి వ్యాధులు ప్రబలవని, ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని వైద్య సిబ్బంది సూచించారు.ప్రతి మంగళవారం, శుక్రవారాల్లో విధిగా డ్రై డే నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో, ఇళ్ల చుట్టూ నీటి గుంటలు ఉండకుండా పూడ్చివేయాలని తెలిపారు. ఇంట్లో పనికిరాని పాత సామాన్లు, కొబ్బరి బోండాలు, ప్లాస్టిక్ బాటిల్స్, చెత్తాచెదారం నిల్వ ఉండకుండా దోమల వృద్ధిని అరికట్టాలని సూచించారు. ఎవరికైనా జ్వరం లక్షణాలు కనిపిస్తే వెంటనే ఆశా కార్యకర్తను లేదా ఆరోగ్య సిబ్బందిని సంప్రదించాలని కోరారు. కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని రకాల రక్త పరీక్షలు పూర్తిగా ఉచితంగా చేయించుకోవచ్చని, ప్రజలందరూ ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైద్య శిబిరంలో ఎంఎల్హెచ్పి డాక్టర్ తిరుపతి రెడ్డి, డాక్టర్ సుమన్, సర్పంచ్ కందికొండ రాజయ్య, మహిళా హెల్త్ సూపర్వైజర్ సరళ, మహిళా హెల్త్ అసిస్టెంట్ రజిని,ప్రజలు పాల్గొన్నారు.



## గని కార్మికులకు దీపావళి బోనస్ రూ.1,10,250 ఖరారు

**- బోనస్ సాధనలో బిఎంఎస్ నిరంతర కృషి**

**- అప్పాని శ్రీనివాస్**

**భూపాలపల్లి, అక్టోబర్ 03, ప్రభాతవార్త**



బొగ్గు గని కార్మికులకు ఈ ఏడాది దీపావళి పండుగ సందర్భంగా చెల్లించనున్న లాభాల ఆధారిత బోనస్ ను రూ.1,10,250గా నిర్ణయించారు. శనివారం జరిగిన అపెక్స్ జాయింట్ కన్సల్టేటివ్ కమిటీ (అపెక్స్ జేసీసీ) సమావేశంలో నాలుగు జాతీయ కార్మిక సంఘాలు ఈ మొత్తంపై ఏకగ్రీవంగా అంగీకారం తెలిపాయి. ఈ సమావేశానికి భారతీయ మజ్దూర్ సంఘ్ జాతీయ బొగ్గు పరిశ్రమల ఇంచార్జి కొత్తకాపు లక్ష్మారెడ్డి , సుధీర్ గురిడే హాజరయ్యారు.బొగ్గు గని కార్మికులకు మెరుగైన దీపావళి బోనస్ అందించాలనే లక్ష్యంతో బి ఎం ఎస్ నిరంతరం కృషి చేసిందని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షులు అప్పాని శ్రీనివాస్ తెలిపారు. కార్మికుల ఐక్యత, జాతీయ కార్మిక సంఘాల చర్చలు, బి ఎం ఎస్ చేసిన నిరంతర ప్రయత్నాల ఫలితంగా రూ.1,10,250 బోనస్‌పై ఏకాభిప్రాయం కుదిరిందని పేర్కొన్నారు.గతంలో ఉన్న రూ.1,03,000 పి ఎల్ ఆర్ మొత్తాన్ని రూ.1,10,250కు పెంచడం జరిగిందని ఆయన తెలిపారు.ఈ బోనస్ సాధనలో తమ సంఘం చేసిన కృషిని కార్మికులు గుర్తించాలని ఆయన కోరారు. అదే సమయంలో, ఈ పి ఎల్ ఆర్ బోనస్ సాధనలో ఐ ఎన్ టి యు సి పాత్రకు సంబంధించి కార్మికులు వాస్తవాలను గమనించాలని సూచించారు.బొగ్గు గని కార్మికుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, మెరుగైన ఆర్థిక ప్రయోజనాల సాధన కోసం బిఎమ్ఎస్ భవిష్యత్తులోనూ నిరంతరం కృషి చేస్తుందని అప్పాని శ్రీనివాస్ స్పష్టం చేశారు.

## తిరుమలలో అఖండ హరినామ సంకీర్తనకు కంచనపల్లి భజనబృందం

**రఘునాథపల్లి, అక్టోబరు 3 ప్రభాతవార్త :**

తిరుమల తిరుపతి దేవస్థానంలో నిర్వహించే అఖండ హరినామ సంకీర్తనలో రఘునాథపల్లి మండలం కంచనపల్లి శ్రీరామదాసు భజనమండలి అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్‌స్వామి ఆధ్వర్యంలో భజనబృందం సభ్యులు పాల్గొననున్నారు. కంచనపల్లి శ్రీభకాంజయ దేవస్థానం ఆధ్వర్యంలో గురువులు శ్రీశ్రీ బ్రహ్మశ్రీ నాగుల నాగేశ్వరరావు స్వామివారి మార్గదర్శకత్వంలో ఈనెల 6న మంగళవారం రోజున తిరుమలలో అఖండ హరినామ సంకీర్తనలో పాల్గొనడం తమకు లభించిన గొప్ప ఆధ్యాత్మిక అవకాశమన్నారు. గ్రామ దేవతల ఆశీస్సులు, శ్రీవేంకటేశ్వర స్వామివారి అనుగ్రహం భజనబృందం సభ్యులు, వారి కుటుంబాలపై ఎల్లప్పుడూ ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈఅవకాశం కల్పించిన ప్రోగామ్ అసిస్టెంట్ హన్మకొండ కృష్ణమూర్తి స్వామికి శ్రీరామదాసు భజనమండలి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో భజనబృందం సభ్యులు జి.కరుణాకర్, కే.మ హేందర్, బి.రాఘవేంద్రచారి, బి.ఉపేంద్రాచారి, పి.బిక్షపతి జి.శ్రీను, హెచ్.శ్రీనివాస్, కే.మిట్జాజీ, టి.సందీప్, డి.చంద్రశేఖర్, వై.రమేష్, కే.లక్ష్మణ్ పాల్గొన్నారు.

## కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

**బచ్చన్నపేట, అక్టోబరు 3 ప్రభాతవార్త :**

చేర్యాల వ్యవసాయ మార్కెట్‌కమిటీ చైర్మన్‌గా నియమితులైన రాష్ట్రకాంగ్రెస్ యువనాయకుడు కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డిని బచ్చన్నపేట మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో బచ్చన్నపేట మండలానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ నాయకులు జంగిటి విద్యానాథ్, జిల్లా సందీప్, ఎద్దు హరిష్, నీల రమేష్, అంబాల అగయ్యగౌడ్, గుర్రుపు బాలరాజు, చేరుకురి శ్రీనివాస్, బొట్టుగణేష్, గనిగౌడ్, మాట్టి బాలరాజు, కార్యకర్తలు పాల్గొని ప్రశాంత్‌రెడ్డికి అభినందనలు తెలిపారు.



## ఓటుచోరీపై ఇండియాకూటమి పార్టీల అఖిలపక్ష సమావేశం

**బచ్చన్నపేట, అక్టోబరు 3 ప్రభాతవార్త :**



ఏఐసీసీ, పీసీసీ, డీసీసీ పిలుపుమేరకు ఓటుచోరీకి వ్యతిరేకంగా బచ్చన్నపేట మండలకాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇండియా కూటమి పార్టీల అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. మండలకాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ మసూద్, సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు అత్యంత కీలకమని, ఓటర్ల జాబితాలో అవకతవకలు ఉంటే నిబంధనల ప్రకారం ఎన్నికలఅధికారుల దృష్టికి తీసుకెళ్లాలని వారు సూచించారు. ఓటర్లహక్కుల పరిరక్షణకు రాజకీయ పార్టీలు, ప్రజలు ప్రజాస్వామ్యబద్ధంగా కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో శ్రీనివాస్, బండారు మల్లయ్య, సీపీఎం మండలకమిటీ సభ్యులు మిన్నల్లాపురం ఎల్లయ్య, భైరగోని రాములు, రామగాళ్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై దాడి

**ప్రభాతవార్త పర్వతగిరి :**

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం అనంతారం శివారులో పేకాట స్థావరంపై దాడి – 5 గురు నిందితుల అరెస్ట్, రూ. 1,29,490 నగదు,



కార్, బైక్‌లు, మొబైళ్లు స్వాధీనం. గ్రామ శివారు ప్రాంతంలో చట్టవిరుద్ధంగా పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు పర్వతగిరి ఎస్ఐ బొగం ప్రవీణ్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది దాడి నిర్వహించారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న 5 మంది వ్యక్తులను రౌండప్ చేసి అరెస్ట్ చేయగా, మరో 7 మంది వ్యక్తులు పరారయ్యారు. అరెస్ట్ అయిన వారి వద్ద నుండి భారీగా నగదు, వాహనాలు మరియు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకోవడం జరిగింది.అరెస్టయిన నిందితుల వివరాలు: శివరాత్రి వెంకటేష్ (33 సంవత్సరాలు), తండ్రి: సోమయ్య, కులం: వడ్డెర, వృత్తి: కాంట్రాక్టర్, నివాసం: శ్రీ సాయి నగర్, రంగశాసాయిపేట, వరంగల్. కుంచాల ఏడుకొండలు (55 సంవత్సరాలు), తండ్రి: బొంతయ్య, కులం: వడ్డెర, వృత్తి: మేస్త్రీ, నివాసం: రామగోపాల్ పురం. సుర సాంబరాజు (35 సంవత్సరాలు), తండ్రి: సారయ్య, కులం: వడ్డెర, వృత్తి: డ్రిల్లింగ్ మేస్త్రీ, నివాసం: రంగశాసాయిపేట. సుర సంతోష్ (33 సంవత్సరాలు), తండ్రి: సారయ్య, కులం: వడ్డెర, వృత్తి: మేస్త్రీ, నివాసం: నాయుడుపంపు. బొంత కిషన్ (36 సంవత్సరాలు), తండ్రి: రాములు, కులం: వడ్డెర, వృత్తి: మేస్త్రీ, నివాసం: నర్సంపేట. ఈ కేసులో మరో 7 మంది పరారీలో ఉన్నారు, వారి కోసం గాలింపు చర్యలు చేపడుతున్నాం. స్వాధీనం చేసుకున్న సొత్తు: నగదు: ..1,29,490/ (రూపాయలు లక్ష ఇరవై తొమ్మిది వేల నాలుగు వందల తొంబై మాత్రమే) వాహనాలు: 1 20 కార్, 7 ద్విచక్ర వాహనాలు (బైక్‌లు) మొబైల్ ఫోన్లు: 8 ఇతరాలు: పేకాట ముక్కలు.



## జాతీయ స్థాయి జూనియర్ అథ్లెటిక్స్ పోటీల్లో సత్తా చాటిన విద్యార్థులు

**పరకాల అక్టోబర్ 3 (ప్రభాతవార్త)**



పరకాల పట్టణంలోని విద్యాలయ పాఠశాల విద్యార్థులు జాతీయ ఇంటర్ జిల్లా జూనియర్ అథ్లెటిక్స్ పోటీలలో సత్తా చాటారు.అండర్ 10, 12 ,14 వయసు విభాగంలో 30 మంది విద్యార్థులు పాల్గొనగా 22 మంది విద్యార్థులు వివిధ విభాగాలలో విజేతలుగా నిలిచి 6గురు విద్యార్థులుబంగారు, 12 మంది విద్యార్థులురజత, నలుగురు విద్యార్థులు కాంస్య పతకాలు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గోపి మాట్లాడుతూ..జాతీయ స్థాయిలో జిల్లా పేరును నిలబెట్టడం ఎంతో గర్వకారణమని అన్నారు.విద్యార్థులు ఇదే స్ఫూర్తితో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. క్రీడలతో పాటు చదువుపై కూడా సమానమైన శ్రద్ధ చూపుతూ విద్యలోనూ రాణించాలని సూచించారు. క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర సాధనతో అంతర్జాతీయ స్థాయిలో కూడా ప్రతిభ చాటాలని సూచించారు.పథకాలు సాధించిన విద్యార్థులను విద్యాలయ పాఠశాల కరస్పాండెంట్ ఆర్వీఎన్ రావు (గోపి), వైస్ ప్రిన్సిపల్ హిమబిందు, పీడీలు మహేందర్, కరుణాకర్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులువిద్యార్థులను సన్మానించి వారికి అభినందనలు తెలిపారు.

## బీజేవైఎం జనగాం జిల్లా ప్రధాన కార్యదర్శిగా పెండ్యాల గణేష్..

**రాయపర్తి ప్రభాత వార్త అక్టోబర్ 3**



అఖిల్ భారతీయ విద్యార్థి పరిషత్ లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చురుగ్గా పని చేయడమే కాకుండా అలాగే భారతీయ జనతా యువమోర్చా వరంగల్ జిల్లా అధికార ప్రతినిధిగా బాధ్యతలు నిర్వహించి నేడు నా పై నమ్మకంతో జనగాం జిల్లా బీజేవైఎం ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు ఇంతే నమ్మకంతో రాబోయే రోజులలో విద్యార్థుల సమస్యల కోసం మరియు నిరుద్యోగుల సమస్యల కోసం నిరంతరం పోరాడుతానని అన్నారు ఈ బాధ్యతకు సహకరించిన బిజెపి జనగాం జిల్లా అధ్యక్షులు సౌడ్ రమేష్ . బీజేవైఎం జనగామ జిల్లా అధ్యక్షులు ఎల్లవేళలా హరీష్ . పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ లేగ మోహన్ రెడ్డి కి. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్ రెడ్డి కి. రాయపర్తి మండల అధ్యక్షులు నూనె అనిల్ అన్న కి. బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి చింత కింది సంతోష్ అన్న కి. మరియు బిజెపి జిల్లా నాయకులకు. పాలకుర్తి నియోజకవర్గ మండల అధ్యక్షులకు బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రావణ్ అన్న కి. ధన్యవాదములు తెలపడం జరిగింది.

## కొత్తపల్లి వీరస్వామి వర్ధంతి సందర్భంగా అనాధలకు ఆహార పంపిణీ

**ప్రభాతవార్త సుబేదారి:**



హనుమకొండ ఎన్జీవోస్ కాలనీలోని స్నేహ నగర్ లో కొత్తపల్లి వీరస్వామి 20వ వర్ధంతి సందర్భంగా అనాధ పిల్లలకు, అభాగ్యులకు ఆహార పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా కొత్తపెల్లి వీరస్వామి కొడుకులు నలుగురు రామస్వామి, లింగయ్య, రాజయ్య, శంకరులు కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా వారి నాన్న యొక్క జ్ఞాపకార్థంగా ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహించామని మునుముందు ఈ కార్యక్రమాన్ని మా నలుగురు అన్నదమ్ములు తో పాటు మా కుటుంబ సభ్యులు కలిసి ఇలాంటి సేవా కార్యక్రమాలను మా తండ్రిగారైన కొత్తపెల్లి వీరస్వామి పేరు మీద నిర్వహిస్తామని వారి పెద్ద కొడుకు రామస్వామి తెలియజేశారు

# నాణ్యతతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించిన గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి వి.పి. గౌతమ్ ఐఏఎస్.

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :**

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి వి.పి. గౌతమ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామపంచాయతీల పరిధిలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వివిధ దశల్లో ఉన్న నిర్మాణ పనులను పరిశీలించి, పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి, ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సాయం సకాలంలో ఖాతాల్లో జమ అవుతోందా అని ఆరా తీశారు. ఆర్థిక సాయం సకాలంలో అందుతోందని, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నిర్మాణ పనులు పారదర్శకంగా జరుగుతున్నాయని లబ్ధిదారులు వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి మాట్లాడుతూ, రెండవ విడతలో భాగంగా అర్హులైన లబ్ధిదారుల ఎంపికలో అధికారులు ఎలాంటి పొరపాట్లకు తావివ్వకూడదని, గుడిసెల్లో నివసిస్తున్న వారికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. బిల్లుల మంజూరు విషయంలో లబ్ధిదారులను ఇబ్బందులకు గురిచేయకుండా, సకాలంలో వారి ఖాతాల్లో నగదు జమ అయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఇళ్ల



మంజూరు కోసం లబ్ధిదారులు మధ్యవర్తులను, దళారులను ఆశ్రయించవద్దని, అర్హత ఆధారంగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. ఇళ్ల నిర్మాణ పనుల్లో నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. మిగిలిన పనులను వేగవంతం చేసి, ఇళ్లను లబ్ధిదారులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, హౌసింగ్ పి.డి. కృష్ణ ప్రసాద్, స్థానిక తహసీల్దార్ గిరిబాబు, ఎంపీడీవో రాజు, హౌసింగ్ శాఖ ఏ ఈ లు, పాలంపేట గ్రామ సర్పంచ్ చల్లగోండ రాజు, కార్యదర్శి రేవతి, సంబంధిత అధికారులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.




## అంగన్‌వాడీలే పిల్లల భవిష్యత్తుకు తొలి బాటలు సర్పంచ్ ల్యాద శ్యామ్‌రావు



**మల్లంపల్లి, ప్రభాతవార్త:**

మల్లంపల్లి స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం చిన్నారులకు సామూహిక అన్నప్రాసన, అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్లంపల్లి సర్పంచ్ ల్యాద శ్యామ్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలే చిన్నారుల భవిష్యత్తుకు తొలి బాటలు వేస్తాయని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం, బాలామృతం, సంపూర్ణ పోషణ తదితర పథకాల ప్రయోజనాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆరు నెలలు నిండిన చిన్నారులకు సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి కుమార్ చేతుల మీదుగా అన్నప్రాసన నిర్వహించి, అక్షరాభ్యాస కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ పాషా, కొంగరి నరేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేంద్రచారి, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, బాలింతలు, చిన్నారుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం మమద్గోస్ పల్లి సర్పంచ్ పసుల కార్తీక్



**మల్లంపల్లి, ప్రభాతవార్త:**

ములుగు జిల్లా మల్లంపల్లి సెక్టార్ పరిధిలోని మహమ్మద్ గౌస్‌పల్లి అంగన్‌వాడీ కేంద్రంలో రాష్ట్రీయ పోషణ్ మాసం కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ములుగు సూపర్‌వైజర్ కమరున్నీసా, గ్రామ సర్పంచ్ పసుల కార్తీక్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొని పోషకాహార ప్రాధాన్యతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా 'తొలి ముద్ద–బ్రేక్‌ఫాస్ట్' కార్యక్రమాన్ని ప్రారంభించడంతో పాటు చిన్నారులకు యూనిఫామ్‌లను అందజేశారు. పిల్లలకు ఇంట్లోనే తయారు చేసిన పోషకాహారాన్ని అందించాలని, బయట ఆహార పదార్థాలను పెట్టడం వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని అధికారులు సూచించారు. తక్కువ ఖర్చుతో లభించే కూరగాయలు, ధాన్యాలు, పప్పులు, పండ్లు తదితర పోషక విలువలు కలిగిన ఆహారాన్ని రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పసుల కార్తీక్ మాట్లాడుతూ చిన్నారులకు తల్లిపాలు ఎంతో శ్రేష్ఠమైనవని, పుట్టినప్పటి నుంచి ఆరు నెలల వరకు తప్పనిసరిగా తల్లిపాలు అందించాలని సూచించారు. పోషకాహారం, ఆరోగ్యకరమైన జీవన విధానంపై ప్రతి కుటుంబం అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చింతనిప్పుల రఘు, పంచాయతీ కార్యదర్శి మహేందర్, అంగన్‌వాడీ టీచర్లు దేవిక, రజిత, తల్లులు, గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

### పెద్దమ్మగుడి శరన్నవరాత్రి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే కూనంనేని జిల్లా ఎస్పీని కలిసిన ఆలయ అధికారులు

**పాల్వంచ, అక్టోబర్ 3, ప్రభాత వార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం కేశవాపురంజగన్నాధపురం గ్రామంలో వెలసిన శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి)లో నిర్వహించనున్న శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవాల పోస్టర్‌ను స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేవస్థాన అర్చకులు ఎమ్మెల్యేకు వేదాశీర్వచనం అందించగా, దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎ.విజయ్ కుమార్ అమ్మవారి శేషవస్త్రాలు, ప్రసాదాన్ని అందజేశారు.అనంతరం దేవస్థాన అధికారులు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ రోహిత్ రాజ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. అక్టోబర్ 11 నుంచి 20 వరకు పది రోజులపాటు జరగనున్న శరన్నవరాత్రి (దసరా) మహోత్సవాలకు అధిక సంఖ్యలో భక్తులు హాజరవుతారని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎస్పీకి అర్చకులు వేదాశీర్వచనం చేసి అమ్మవారి శేషవస్త్రాలు, ప్రసాదాన్ని అందించి ఉత్సవాలకు ఆహ్వానించారు. ఫోటోలో ఎస్పీని సన్మానిస్తున్న దృశ్యం.ఈ కార్యక్రమంలో దేవస్థాన వేదపండితులు ఆర్.పద్మనాభశర్మ, అర్చకులు పి.దుర్గాప్రసాద్ శర్మ, సీనియర్ అసిస్టెంట్ ఎం.నరసింహారావు, జూనియర్ అసిస్టెంట్ కె.సాయిరాం, హుండీ కీపర్ బి.శ్రీనివాసరావుతో పాటు దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

## 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి - ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వ ఉద్యోగాలు స్థానిక ఆదివాసులకు కేటాయించాలి

ఆదివాసి సంఘాల డిమాండ్.



**ప్రభాతవార్త వాజేడు**

ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలో ఆదివాసి సంఘాల నాయకులు 5 అక్టోబర్ 2026న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ ముట్టడి,మహాధర్నా కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆదివాసి నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కోర్స నరసింహ మూర్తి, గొండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూనెం సాయి, తుడుం దెబ్బ ములుగు జిల్లా ఉపాధ్యక్షులు ఏట్టి రాజబాబు, ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా కన్వీనర్ పర్షిక సతీష్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసులకు భూమి, హక్కులు, జీవనాధారాలను రక్షి ంచేందుకు ఉద్దేశించిన 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని ఆదివాసీ సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ డిమాండ్ చేశారు. 1/70 చట్టానికి విరుద్ధంగా ఆదివాసుల భూములు అన్యాక్రాంతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి. ఇప్పటికే అక్రమంగా ఆక్రమణకు గురైన ఆదివాసీ భూములను గుర్తించి, చట్టపరమైన ప్రక్రియ ద్వారా తిరిగి ఆదివాసులకు అందించాలి. అదేవిధంగా ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వ ఉద్యోగ అవకాశాల్లో స్థానిక ఆదివాసీ యువతకు న్యాయం జరిగేలా నియామక నిబంధనలను పటిష్టంగా అమలు చేయాలి.ఏజెన్సీ ప్రాంతంలోని ఉద్యోగ అవకాశాలు స్థానిక గిరిజన యువతకు అందేలా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి.

**ప్రధాన డిమాండ్లు**

1/70 చట్టాన్ని ఏజెన్సీ ప్రాంతంలో పటిష్టంగా అమలు చేయాలి.

1/70కు విరుద్ధంగా జరిగిన భూముల బదలాయింపులు, ఆక్రమణలపై సమగ్ర విచారణ చేపట్టాలి.

అక్రమంగా అన్యాక్రాంతమైన ఆదివాసీ భూములను చట్టప్రకారం తిరిగి స్వాధీనం చేసి హక్కుదారులకు అప్పగించాలి.

ఏజెన్సీ ప్రాంతంలోని ప్రభుత్వ ఉద్యోగ అవకాశాల్లో స్థానిక ఆదివాసీ యువతకు న్యాయం చేయాలి.

ఆదివాసీ ప్రాంతాల రాజ్యాంగబద్ధమైన హక్కులు, రక్షణలను ప్రభుత్వం కట్టుదిట్టంగా అమలు చేయా లన్నారు.

ఈ డిమాండ్ల సాధన కోసం 2026 అక్టోబర్ 5న భద్రాద్రి కొత్తగూడెం కలెక్టరేట్ వద్ద నిర్వహించనున్న మహాధర్నా-కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆదివాసీ ప్రజలు, యువత, ఉద్యోగులు, ప్రజాసంఘాలు మరియు హక్కుల పరిరక్షణ కోసం పోరాడే ప్రతి ఒక్కరికీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి నవ నిర్మాణ సేన ములుగు జిల్లా అధ్యక్షులు ఎట్టి విద్యాసాగర్, గోండ్వాన సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షులు పూనెం ప్రతాప్,తివిళీ సోషల్ మీడియా పాయం అజయ్, కణితి విజయ్, వెంకటాపురం తివిళీ మండల అధ్యక్షులు వాసం నారాయణ,తుడుం దెబ్బ వెంకటాపురం మండల అధ్యక్షులు కణితి వెంకటకృష్ణ,తలాడి ప్రసాద్, తలండి నానాబాబు, తలండి సంతోష్, మనోజ్ కుమార్, యాలం అశోక్, కనితి విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## రామప్పను దర్శించుకున్న హౌసింగ్ కార్పొరేషన్ ఎండి



**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :**

మండలంలోని పాలంపేట గ్రామంలో గల ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన సుప్రసిద్ధ రామప్ప దేవాలయాన్ని ప్రభుత్వ గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి !! కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ అయిన విపి గౌతమ్ (ఐఏఎస్) కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. దేవాలయం పూజారులు హరీష్ శర్మ, ఉమా శంకర్ లు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదములు అందించారు. కాగా విపి గౌతమ్ గతంలో భూపాలపల్లి జిల్లాలో ఉన్న ములుగు కు సబ్ కలెక్టర్ గా విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా గత స్మృతులను నెమరు వేసుకున్నారు. పాలంపేట గ్రామ సర్పంచ్ చల్లగోండ రాజు ఎండి గౌతమ్ ను శాలువా తో సత్కరించారు. ఆ తర్వాత రామప్ప సరస్సులో బోటింగ్ చేశారు. అలాగే మధ్యాహ్న సమయంలో స్కాట్లాండ్ దేశానికి చెందిన జిమ్మియుర్ రామప్ప దేవాలయాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజు, దేవాలయం కార్యనిర్వాహణ అధికారి ఇమ్మడి భాస్కర్, కార్యదర్శి రేవతి, రామప్ప దేవాలయం గైడ్ లు విజయకుమార్, వెంకటేష్, టూరిస్ట్ పోలీసులు శ్రీనివాస్, అరుణ్, బద్రు, శ్రీకాంత్, తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ వైద్య సేవలపై డీఎంహెచ్ఓ సమీక్ష

**ఖమ్మం వైద్య విభాగం,అక్టోబర్ 3(ప్రభాత వార్త )**

హైదరాబాద్ నుంచి ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి పరిశీలనకు వచ్చిన సంయుక్త సంచాలకురాలిని కలిసి ఆసుపత్రిలోని వైద్య సేవలు, నిర్వహణకు సంబంధించిన అంశాలపై చర్చించారు.అనంతరం ఖమ్మం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో పర్యవేక్షకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అమలవుతున్న కార్యక్రమాల పురోగతి, క్షేత్రస్థాయి పర్యవేక్షణ, ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై సమీక్షి ంచారు.అనంతరం ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించి, ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆసుపత్రిలోని వివిధ విభాగాలను సందర్శించి రోగులకు అందుతున్న వైద్య సేవలు, వైద్య పరీక్షల నిర్వహణ, ప్రయోగశాల రికార్డులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు..

# ఇందిరమ్మ ఇళ్లలో నాణ్యతే కీలకం!

**పనుల్లో జాప్యం వద్దు..**
**అర్హుల ఎంపికలో పొరపాట్లకు తావివ్వొద్దు**
**దళారులను ఆశ్రయించొద్దు..**
**అర్హతే ప్రామాణికం:**
**గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి వి.పి. గౌతమ్**

**గోవిందరావుపేట, ప్రభాతవార్త:**



ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని, నిర్మాణంలో ఉన్న ఇళ్ల పనులను వేగవంతం చేసి లబ్ధిదారులకు త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి వి.పి. గౌతమ్ ఐఏఎస్ అధికారులను ఆదేశించారు. శనివారం గోవిందరావుపేట మండలం బుస్సాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వివిధ దశల్లో ఉన్న ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించి, పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఇళ్ల లబ్ధిదారులతో నేరుగా మాట్లాడిన గౌతమ్.. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సాయం సకాలంలో అందుతోందా? నిర్మాణ పనుల్లో ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయా? అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం సకాలంలో తమ ఖాతాల్లో జమ అవుతోందని, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నిర్మాణ పనులు జరుగుతున్నాయని లబ్ధిదారులు వివరించారు.అర్హుల ఎంపికలో అప్రమత్తత,ఇందిరమ్మ ఇళ్ల రెండో విడతలో అర్హులైన లబ్ధిదారుల ఎంపికలో అధికారులు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి సూచించారు. ముఖ్యంగా గుడిసెల్లో నివసిస్తున్న నిరుపేదలకు ప్రాధాన్యత కల్పించాలని ఆదేశించారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకం అందేలా చూడాలని, ఎంపిక ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకూడదని స్పష్టం చేశారు.

**బిల్లుల కోసం లబ్ధిదారులను తిప్పుకోవద్దు**

ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన బిల్లుల మంజూరులో లబ్ధిదారులను ఇబ్బందులకు గురిచేయకుండా, అర్హత మేరకు సకాలంలో వారి ఖాతాల్లో నగదు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కోసం మధ్యవర్తులు, దళారులను ఆశ్రయించాల్సిన అవసరం లేదని, అర్హత ఆధారంగానే ఇళ్లు మంజూరు చేస్తామని లబ్ధిదారులకు స్పష్టం చేశారు.నాణ్యతపై ప్రత్యేక దృష్టి ఇళ్ల నిర్మాణంలో నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని గౌతమ్ అధికారులకు సూచించారు. నిర్మాణంలో ఉపయోగించే సామగ్రి, పనుల నాణ్యతను ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించారు. ఇప్పటికే ప్రారంభమైన ఇళ్ల పనుల్లో జాప్యం లేకుండా మిగిలిన పనులను వేగవంతం చేసి, పూర్తయిన ఇళ్లను లబ్ధిదారులకు అందుబాటులోకి తీసుకురావాలని స్పష్టం చేశారు.గోవిందరావుపేట మండలంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులపై రాష్ట్రస్థాయి అధికారి క్షేత్రస్థాయిలో పరిశీలన చేయడం, నాణ్యత-బిల్లులు-అర్హుల ఎంపికపై స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడంతో లబ్ధిదారుల్లో ఆశలు నెలకొన్నాయి.ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్‌రావు, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ కృష్ణ ప్రసాద్, స్థానిక తహసీల్దార్లు, గృహ నిర్మాణ శాఖ సహాయ ఇంజినీర్లు, ఆయా గ్రామాల సర్పంచులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఏటూర్‌నాగారం వార్త

## విద్యావంతులు ఓటు హక్కుతో బుద్ధి చెప్పాలి



**చెన్నారావుపేట, అక్టోబర్ 3, ప్రభాతవార్త**

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లు అయినా విద్యావంతులు తమ ఓటు హక్కుతో కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధిచెప్పాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బాల్నె వెంకన్న అన్నారు. శనివారం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు పార్టీ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు, 420 హామీలతో ప్రజలను మోసం చేసిందన్నారు. అదికారంలోకి రాగానే ఏడాదికి 2 లక్షల ఉద్యోగాలంటూ ఉచిత హామీలు ఇచ్చారన్నారు. ఉద్యోగాలు లేక నిరుద్యోగ సమస్య పెరిగిపోయిందన్నారు. విద్యావంతులైన ఓటర్లు ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాల్సిన సమయం వచ్చిందన్నారు. అలాగే అర్హులైన పట్టభద్రులంతా తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి బానోతు పత్తినాయక్, మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్, మాజీ సొసైటి చైర్మన్ మురహరి రవి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు అనుముల కుమారస్వామి, కొండవీటి ప్రదీప్‌కుమార్, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎండి.రఫీ, మండల ఉపాధ్యక్షులు కుసుమ నరేందర్, యూత్ మండల అధ్యక్షుడు మంచోజు మనోజ్‌కుమార్, మాజీ సర్పంచ్ కుండె మల్లయ్య, ములుక సాంబయ్య, బోడ మురళీనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ల్యాండ్‌మైన్ ప్రమాద బాధితుడు బొగ్గుల కృష్ణకు కృత్రిమ కాలు అందజేత







**వెంకటాపురం,ప్రభాతవార్త**

మండలంలో ఇప్పగూడెం గ్రామానికి చెందిన బొగ్గుల కృష్ణకు కాఫెడ్ సంస్థ చొరవతో రూ. 65,000 విలువైన కృత్రిమ కాలు అమర్చారు.రెండేళ్ల క్రితం బొగ్గుల కృష్ణ కర్రేగుట్ట ప్రాంతానికి వెళ్లిన సమయంలో ప్రమాదవశాత్తు ల్యాండ్‌మైన్ పేలి ఒక కాలు కోల్పోయారు. అప్పటి నుంచి నడవలేక, కూలి పనులు చేయలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితి నెలకొంది. ముగ్గురు పిల్లలున్న కృష్ణ కుటుంబం భార్య కూలి పనులపైనే ఆధారపడి గత రెండేళ్లుగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోంది. కృష్ణ కుటుంబ పరిస్థితిని గమనించిన కాఫెడ్ సంస్థ యానిమేటర్ స్వరూప, పద్మ ఈ విషయాన్ని తమకు పరిచయమున్న వైరా ఎస్ఐ పి. రామారావు దృష్టికి తీసుకెళ్లారు. సామాజిక సేవలో ముందుండే రామారావు వెంటనే స్పందించి, దాత శ్రీనివాసరావు సహకారంతో విజయవాడలోని ఆసుపత్రిలో కృష్ణకు కృత్రిమ కాలు అమర్చే ఏర్పాటు చేశారు.కృత్రిమ కాలు అమర్చిన అనంతరం కృష్ణ మాట్లాడుతూ, తనకు అండగా నిలిచి తిరిగి నడిచే ధైర్యాన్ని ఇచ్చిన వైరా ఎస్ఐ రామారావు దాత శ్రీనివాసరావు ,తన సమస్యను దాతల దృష్టికి తీసుకెళ్లిన కాఫెడ్ యానిమేటర్ స్వరూప, పద్మలకు, కాఫెడ్ డైరెక్టర్ బ్రదర్ కె. లూర్దు రాజు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కృత్రిమ కాలుతో తిరిగి తనకు సాధ్యమైన పనులు చేసుకుని కుటుంబానికి అండగా ఉంటానని అన్నారు.ఈ సందర్భంగా కాఫెడ్ ప్రతినిధులు మాట్లాడుతూ, ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన కుటుంబాలకు అండగా నిలవడం తమ సంస్థ సామాజిక బాధ్యత అని, కృష్ణకు అందించిన ఈ సహాయం కేవలం కృత్రిమ కాలు మాత్రమే కాకుండా స్వయం ఆధారంగా జీవించేందుకు కొత్త ఆశనిచ్చిందని పేర్కొన్నారు. సహాయం అందించిన ఎస్ఐ రామారావు దాత శ్రీనివాసరావు సంస్థ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఆసక్తిగా ఉండే రంగాన్ని విద్యార్థులు ఎంచుకోవాలి

-ప్రొ. శ్యామ్‌సుందర్



**చెన్నారావుపేట, అక్టోబర్ 3, ప్రభాతవార్త**

విద్యార్థులు తమకు ఆసక్తి ఏ రంగంలో అయితే ఉంటుందో దానినే ఎంచుకొని లక్ష్యాన్ని సాధించాలని ఇంటర్నేషనల్ సిమ్‌బయాసిస్ యూనివర్సిటి ప్రొ,డైరెక్టర్ చిట్ట శ్యామ్‌సుందర్ అన్నారు. మండలంలోని తెలంగాణ మోడల్, పాఠశాల, కళాశాలలో పదోతరగతి ఇంటర్ విద్యార్థులకు శనివారం కెరిర్ గైడెన్స్‌పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలు అంశాలపైన వారికి వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు రాణించడం ఎంతో ముఖ్యమన్నారు. పాఠశాల, కళాశాల స్థాయి నుండే పట్టుదల క్రమశిక్షణతో ముందుకు రావాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానం, కమ్యూనికేషన్స్, నైపుణ్యాలను సాధించడం ఎంతో ముఖ్యమన్నారు. పది, ఇంటర్ పూర్తికాగానే ఉన్నత విద్య ప్రొఫేషనల్ కోర్సులు, వివిధ కెరీర్ మార్గాలపై మార్గదర్శకాలపై వివరించారు.

-సైబర్ సెక్యూరిటీపై అవగాహన సదస్సు....

కాగా ఇదే పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు సైబర్ సెక్యూరిటిపై అవగాహన సదస్సు నిర్వహించారు. హైదరాబాద్‌లోని పాస్ట్ బేగంబజార్‌కు చెందిన కానిస్టేబుల్ అర్చన మోడల్ స్కూల్ వ్యవస్థలోనే చదువుకొని విజయవంతంగా విధులు నిర్వహిస్తున్న క్రమంలో ఆమె ఎదుర్కొంటున్న అనుభవాలు, ఇబ్బందులను వారికి వివరించారు. ప్రస్తుతం విద్యార్థులు, మొబైల్ ఫోన్‌లకు దూరంగా ఉండాలన్నారు. సైబర్ నేరాలు, ఆన్‌లైన్ గేమ్స్, బెట్టింగ్‌లు వంటివి ఎలా మోసం చేస్తారో వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ చిట్ట జ్యోతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అదనపు ఎస్పీకి తప్పిన ప్రమాదం

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాతవార్త అక్టోబర్ 3:**

ములుగు జిల్లా ఏఆర్ అదనపు ఎస్పీ సదానందం ప్రయాణిస్తున్న కారును టిప్పర్ ఢీకొన్న ఘటనలో తృటిలో ప్రమాదం తప్పింది.శుక్రవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం నుంచి కారు బయటకు వస్తున్న సమయంలో బండారుపల్లి వైపు నుంచి ములుగు వైపు వేగంగా వస్తున్న టిప్పర్ కారును ఢీకొట్టినట్లు సమాచారం. ఈ ఘటనలో కారు ముందు భాగం ధ్వంసమైంది. కారులో ఉన్న అదనపు ఎస్పీ సదానందంతో పాటు డ్రైవర్, సిబ్బందికి ఎలాంటి గాయాలు కాలేదని తెలిసింది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.



# ఎమ్మెల్సీ ఓటు నమోదుపై అవగాహన కార్యక్రమం

## వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్

వరంగల్ సిటీ అక్టోబర్ 3 ప్రభాతవార్త





వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు ప్రక్రియపై వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ అధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సర్,సోషల్ మీడియా వారియర్స్ తో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందని, ఇప్పుడు కూడా వరంగల్ఖమ్మంనల్గొండ ఎన్నికల్లో గ్రాడ్యుయేట్ ను మోసం చేసే అవకాశం ఉందని అన్నారు. అప్పుడు కాంగ్రెస్ పార్టీ 2 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి, జాబ్ క్యాలెండర్ అన్నారు. వాటి ఊసేలేదని దుయ్యబట్టారు. పైగా 30 వేల ఉద్యోగాలు ఇచ్చినా మని సిగ్గు లేకుండా చెప్పడం రేవంత్ రెడ్డికి,వారి నాయకులకు, ఎమ్మెల్యేలకు చెల్లుతుందని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో ఇచ్చిన ఉద్యోగాలను తాను ఇచ్చిన అని చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం తీరును విద్యావంతులు గ్రహించాలని తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానిది గెలిచే వరకు ఒక మాట. గెలిచిన తర్వాత మరొక మాట చెప్పే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఓడించాలని కోరారు. అరచేతిలో వైకుంఠం చూపిస్తూ మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎమ్మెల్సీ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

### విద్యార్థులపై పట్టింపు లేని కాంగ్రెస్

తెలంగాణలో విద్యార్థులను, నిరుద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, విద్యార్థులకు రీయింబర్స్ మెంట్, నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ లేదని ఏనుగుల రాకేష్ రెడ్డి అన్నారు.గత మూడేళ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రతిపక్షంగా ఉన్న బీఆర్ఎస్ పార్టీ అన్నీ రకాలుగా నిరుద్యోగుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీసిందని తెలిపారు. విద్యార్థులకు, నిరుద్యోగ యువతకు అండగా ఉండే బీఆర్ఎస్ తో కలిసి ఎన్నికల్లో బుద్ధి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో వర్ధన్నపేట నియోజకవర్గ నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



# కార్మికుల సంక్షేమం కోసం కమిటీలు అవసరం

## రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు వేములకొండ సంపత్

వరంగల్ సిటీ అక్టోబర్ 3 ప్రభాతవార్త

భవన నిర్మాణ రంగంలో పనిచేసే కార్మికుల సంక్షేమం, హక్కుల సాధన కోసం కమిటీలు, కమిటీ నాయకులు పాటుపడాలని బిఎన్అర్ కెఎస్ రాష్ట కోర్ కమిటీ సభ్యుడు వేములకొండ సంపత్ అన్నారు. వరంగల్, హన్మకొండ జిల్లాలో ఏర్పాటు చేసిన సమావేశంలో అతను మాట్లాడుతూ నిర్మాణ రంగంలో పనిచేసే కార్మికులు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని వెల్లడించారు. కార్మికులకు కార్మిక శాఖ నుండి సంక్షేమ ఫలాలు అందాలంటే కమిటీలు ముఖ్య పాత్ర పోషిస్తాయని తెలిపారు. అనంతరం బిఎన్అర్ కెఎస్ నూతన కమిటీని ఏర్పాటు చేశారు. మండల అధ్యక్షుడుగా పసునూరి మదు, ఉపాధ్యక్షులుగా గంగారపు రమేష్, ఎండి భాషా, బాషాబోయిన, కుమార్,




ప్రధాన కార్యదర్శి బైరి కుమార్,కార్యదర్శులుగా వల్లెపు మలయ్య, గొనెల రాజు,ప్రచార కార్యదర్శి మునగాల శ్రీను,మతి రాజుకుమర్, కోశాధికారి మరిపెల్లి రాములు లను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమం లో వరంగల్ జిల్లా కోర్ కమిటీ సభ్యులు చిలువేరు రాజేందర్, మూల వీరు నరసింహులు, ఎండి ఆజిముద్దీన్,బుర్రి రాజేందర్,సదానందం,శీను,కుమార్, సాంబయ్య, ప్రవీణ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ మహిళలకు ఆర్థిక స్వావలంబన, సహకార వ్యవస్థల బలోపేతమే ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

సంగెం, అక్టోబర్ 03, ప్రభాతవార్త :

సంగెం మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి, వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదతో కలిసి ప్రారంభించారు. తీగరాజుపల్లి గ్రామంలో సంగెం సంగమేశ్వర ఉమెన్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ ఆధ్వర్యంలో నిర్మించనున్న ఫుడ్ గ్రెయిన్ స్టోరేజ్ గోదాం నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనేది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పమని పేర్కొన్నారు. మహిళా సంఘాల ద్వారా స్థిరమైన ఉపాధి కల్పించేందుకు ప్రతి క్లస్టర్‌లో గోదాంలు, అలాగే దామరలో పరకాల ఇందిరా మహిళా డైరీఖిని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే రామచంద్రపురం గ్రామంలో కాపులకనపర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రూపుదిద్దుకున్న 250 మెట్రిక్ టన్నుల ఎరువుల గోదాం మరియు షాపింగ్ కాంప్లెక్స్‌ను ప్రారంభించారు.సొసైటీ పరిధిలోని 1,907 మంది రైతులకు రూ.14.77 కోట్ల రుణమాఫీ వర్తింపజేసినట్లు వివరించారు. సహకార వ్యవస్థలను బలోపేతం చేస్తూ, ముందుందు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను కూడా అందుబాటులోకి తెస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో డిసిఓ నీరజ, జిల్లా వ్యవసాయ అధికారి విజయభాస్కర్, సొసైటీ చైర్మన్ దొమ్మటి సంపత్, స్థానిక సర్పంచులు కరుజుగుత్త గోపాల్, పులి రమేష్, ఉప సర్పంచ్ సోలగోడి ప్రవీణ్, ఎంపీడీవో రవీందర్, తహసిల్దార్ రాజ్ కుమార్, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కందకట్ల



నరహరి, సంగం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇండ్ల రవికుమార్, మాజీ అధ్యక్షుడు సిహెచ్ మాధవరెడ్డి, డైరెక్టర్ అచ్చ నాగరాజు, నరసింహా నాయక్, నాయకులు రంగరాజు మహేష్ చంద్ర, తీగరాజు పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుండా నాగ మురళి, మండల నాయకులు కందికొండ వెంకన్న, ఈ. సుమన్, ఈ. రాములు, గుగులోతు రాంజీ, ఈ. ఈరియా, వార్డు మెంబర్లు బుట్టి రవికుమార్ స్వామి, రంగరాజు అరుణ అశోక్, కె. రవీందర్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా నిమ్మగడ్డ జన్మదిన వేడుకలు

**సంగెం, అక్టోబర్ 3, ప్రభాతవార్త :** వరంగల్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ మాజీ చైర్మన్ తెలంగాణ రాష్ట్ర టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సంఘం మండలం గాడి పల్లి నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు జన్మదిన వేడుకలను సంగెం మండల కేంద్రంలో మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పసునూరి సారంగపాణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గూడా సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం జన్మదిన కేకును మండల పార్టీ అధ్యక్షుడితో కలిసి ఆయన ప్రస్వాదన చేశారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ వెంకటేశ్వరరావు తెలుగుదేశం పార్టీ నుంచి టిఆర్ఎస్ పార్టీలో ఉన్నా కూడా ఇతర పార్టీల వారితో మమేకమై మాట్లాడడం, ప్రజల్లో మంచి సాత్వికుడుగా పేరు తెచ్చుకోవడంలో ఆయన కు హాయ్ అని సాటి అని వెంకటేశ్వరరావు యొక్క స్వీయ భావాన్ని కొనియాడారు. పార్టీలో ఉన్నత పదవులు లో



రాణిస్తూ ప్రజలకు సేవ చేసే ఆరోగ్యం ప్రసాదించాలని భగవంతుని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చొల్లేటి వీరాచారి, మాజీ వైస్ ఎంపీపీలు ముక్కా మల్లయ్య, మాజీ సర్పంచ్ గుండేటి బాబు, స్థానిక సర్పంచ్ తో పాటు నాయకులు బి.రమేష్, పి.పురుషోత్తమ రెడ్డి, కే.సదయ్య గౌడ్, అప్పె నాగార్జున శర్మ, మాజీ సర్పంచ్ వాసం సాంబయ్య, మాజీ ఎంపీటీసీ పులి సాంబయ్య గౌడ్, తదితర నాయకులు, పాల్గొన్నారు.

# వరంగల్ వార్త

## ఆరోపణలు కాదు.. దమ్ముంటే నిరూపించండి

### ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుపై నిరాధార ఆరోపణలు సరికాదు

### యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కుల్ల యాకాంతం

వర్ధన్నపేట/అక్టోబర్ 03 ప్రభాతవార్త



ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పై కొందరు చేస్తున్న నిరాధార ఆరోపణలను వెంటనే నిలిపివేయాలని యువజన కాంగ్రెస్ నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కుల్ల యాకాంతం అన్నారు. ప్రజల ఆశీర్వాదంతోనే కేఆర్ నాగరాజు ఎమ్మెల్యేగా గెలిచారని, వేవ్‌లో గెలిచారు అంటూ ప్రజల తీర్పును అవమానించడం సరికాదన్నారు. మూడు దశాబ్దాలుగా ప్రజాసేవలో ఉన్న నాగరాజు ఎలాంటి స్వార్థ ప్రయోజనాలు లేకుండా ప్రజలకు సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చారని తెలిపారు. పార్టీ కోసం దీర్ఘకాలంగా పనిచేసిన కార్యకర్తలకు, ఆర్థిక పరిస్థితులతో సంబంధం లేకుండా కమిట్మెంట్ ఉన్న వారికి పదవుల్లో అవకాశాలు కల్పిస్తున్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్యేపై ఆరోపణలు చేస్తున్న వారు ఆధారాలతో నిరూపించాలని, లేనిపక్షంలో నిరాధార ఆరోపణలు చేయడం మానుకోవాలని యాకాంతం సూచించారు.

## వజినేపల్లిలో గుడిసెవాసుల ఆర్థిక స్థితిగతుల పరిశీలన...

### మాదకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహమహా

ముత్తారం, అక్టోబర్ 3, ప్రభాతవార్త



మహాముత్తారం మండలం వజినేపల్లి గ్రామపంచాయతీ పరిధిలో అధికారులు మరియు ప్రజాప్రతినిధులు సంయుక్తంగా పలు అభివృద్ధి, అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ పరిధిలోని గుడిసెలు కలిగి ఉన్న పేద కుటుంబాల ఆర్థిక పరిస్థితులను సర్పంచ్ పర్షవేణి మహేష్, పంచాయతీ కార్యదర్శి ఎన్. శివశంకర్ స్వయంగా ఇంటింటికీ తిరిగి పరిశీలించారు. గ్రామంలోని పారిశుద్ధ్య పనులను పరిశీలించి, ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని సిబ్బందికి తగు సూచనలు జేశారు. మత్తు పదార్థాలపై నివారణ చర్యలు: ముత్తారం ఎస్సై రమేష్ ఆదేశాల మేరకు, యువకులు మరియు పాఠశాల విద్యార్థులు మద్యం, మాదకద్రవ్యాలకు బానిసలు కాకుండా ఉండేందుకు ప్రత్యేక అవగాహన కల్పించారు. పాఠశాల మరియు అంగన్వాడీ కేంద్రాల పరిసర ప్రాంతాల్లో డాగ్ స్క్వాడ్‌తో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ పర్షవేణి మహేష్, పంచాయతీ కార్యదర్శి ఎన్. శివశంకర్, విలేజ్ పోలీస్ ఆఫీసర్ తిరుపతి, కోర్ట్ పీసీ శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటరునమోదు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

**- జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



అర్హులైన పట్టభద్రులు ఫారం-18ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అన్నారు. శనివారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో వరంగల్-ఖమ్మం-నల్గొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ల జాబితాలో పట్టభద్రులైన ఓటర్లు ఓటరుగా నమోదు చేసుకోవడంపై గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో అదనపు కలెక్టర్ బెన్షాలోమ్‌తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఓటర్ల జాబితాలో ఓటరుగానమోదు చేసుకునేందుకు ఎన్నికలసంఘం వెలువరించిన నియమ నిబంధనలు, దరఖాస్తు చేసేవిధానం, గడువు తదితర వివరాలను కలెక్టర్ రాజకీయపార్టీల ప్రతినిధులకు వివరించారు. ఈనేపథ్యంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాజకీయపార్టీల ప్రతినిధులు పట్టభద్రుల ఓటరునమోదు ప్రక్రియపై విస్తృతంగా అవగాహన కల్పించాలని, అర్హులైన పట్టభద్రులు నిర్ణీత గడువులోగా ఫారం-18 దరఖాస్తులు సమర్పించేలా సహకరించాలని తెలిపారు. 01-11-2026 నాటికి కనీసం 3సంవత్సరాల క్రితం డిగ్రీపూర్తి చేసిన అర్హత కలిగిన అభ్యర్థులు ఫారం-18 దరఖాస్తును ఏఈఆర్ఓలకు (లేదా) నియమిత అధికారికి సమర్పించాలన్నారు. దరఖాస్తుతో పాటు విద్యార్హతకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు, అవసరమైన ఇతరపత్రాలను జతచేయాలని సూచించారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలనుకునే వారు తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి అధికారిక వెబ్‌సైట్ సందర్శించవచ్చని తెలిపారు. పట్టభద్రుల ఓటరు జాబితాల నూతన తయారీ ప్రక్రియలో భాగంగా, ఇప్పటికే ఓటరు జాబితాలో పేర్లు ఉన్నవారుసైతం నిర్దేశిత విధానంప్రకారం తిరిగి దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. పాతఓటరు జాబితాలో పేరుఉండటం ఒక్కటే ప్రస్తుత ప్రక్రియలో నమోదుకు సరిపోదని, అర్హత కలిగిన ప్రతిపట్టభద్రుడు నిర్ణీతవిధానంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సమావేశంలో ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ శ్రీధర్, కాంగ్రెస్‌పార్టీ ప్రతినిధులు ఉడుత రవియాదవ్, భాస్కర్, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి రావెలరవి, బీజేపీపార్టీ ప్రతినిధి బి.జగదీష్, సీపీఎంపార్టీ ప్రతినిధి జోగుప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## శివనామస్మరణతో మార్మోగిన కొడ్వటూరు

**- భక్తిశ్రద్ధలతో మహా గిరిప్రదక్షిణ**

బచ్చన్నపేట, అక్టోబరు 3 ప్రభాతవార్త :



కొడవటూరు శ్రీ సిద్ధేశ్వర దేవస్థానంలో 8వ మహాగిరి ప్రదక్షిణ కార్యక్రమాన్ని శనివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు పెద్దసంఖ్యలో ఆలయానికి చేరుకుని ప్రత్యేకపూజల్లో పాల్గొన్నారు. అనంతరం సిద్ధేశ్వర స్వామివారిని స్మరిస్తూ గిరిప్రదక్షిణ నిర్వహించారు. గిరిప్రదక్షిణ సందర్భంగా భక్తులు ఓం నమఃశివాయ అంటూ శివనామస్మరణ చేయడంతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రదక్షిణ పూర్తిచేసి స్వామివారి ఆశీస్సులు పొందారు. కార్యక్రమంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దేవస్థానం నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. ఈకార్యక్రమంలో దేవస్థానం ఈవో చిందంవంశీ, చైర్మన్ వెంకట్‌రెడ్డి, ప్రధాన పూజారి ఓం నమఃశివాయ, దేవస్థానం డైరెక్టర్లు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు. 8వ మహాగిరి ప్రదక్షిణను విజయవంతంగా నిర్వహించడంతో భక్తులు, నిర్వాహకులు ఆనందం వ్యక్తంచేశారు.

## సౌర విద్యుత్‌వైపు జనగామ అడుగులు

**- ప్రధానమంత్రి సూర్యఘర్ -సేవా సేతుపై అవగాహన**

జనగామ టౌన్, అక్టోబరు 3 ప్రభాతవార్త :




గృహాలపై రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థలను ఏర్పాటు చేసుకుని సౌరవిద్యుత్‌ను వినియోగించుకోవాలని అధికారులు సూచించారు. జనగామ డివిజన్ పరిధిలోని జనగామ మున్సిపల్ కార్యాలయంలో "ప్రధానమంత్రి సూర్యఘర్-సేవాసేతు" పథకంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు సౌరవిద్యుత్ విక్రేతలు, బ్యాంకర్ల సమన్వయంతో శనివారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జనగామ డివిజనల్ ఇంజనీర్ ఎం.లక్ష్మీనారాయణరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్ కడకంచి బాలమణి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ అర్హత కలిగిన గృహవిద్యుత్ వినియోగదారులు ప్రధానమంత్రి సూర్యఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పథకంద్వారా ఇళ్ల పైకప్పులపై రూఫ్‌టాప్ సోలార్ విద్యుత్ వ్యవస్థలను ఏర్పాటు చేసుకునే అవకాశం ఉందని, తద్వారా సొంతంగా సౌర విద్యుత్‌ను ఉత్పత్తి చేసుకోవడంతో పాటు విద్యుత్ బిల్లుల భారాన్ని తగ్గించుకునే అవకాశం ఉంటుందని వివరించారు. అర్హులైన లబ్ధిదారులకు కేంద్ర ప్రభుత్వం అందించే సబ్సిడీ, బ్యాంకు రుణసదుపాయాలు, దరఖాస్తు విధానం, సోలార్ వ్యవస్థ ఏర్పాటు ప్రక్రియ తదితర అంశాలపై కార్యక్రమంలో అవగాహన కల్పించారు. ప్రజలు పథకానికి సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకుని అర్హతమేరకు ప్రయోజనాలను పొందాలని అధికారులు కోరారు. సౌరవిద్యుత్ వినియోగాన్ని పెంపొందించడంద్వారా స్వచ్ఛమైన ఇంధన వినియోగం, విద్యుత్ పొదుపుతోపాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతికుటుంబం భాగస్వామ్యం కావాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జనగామ ఏడీఈ డి.వేణుగోపాల్, టౌన్-1ఏఈ బి.సౌమ్య, టౌన్-2 ఏఈ చంద్రమోహన్, బచ్చన్నపేట ఏఈ రాజ్‌కుమార్‌తోపాటు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌ను కలిసిన ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

పాలకుర్తి, అక్టోబరు 3 ప్రభాతవార్త :



హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గిరిజనసంక్షేమం, సాంఘిక సంక్షేమం, మైనారిటీ సంక్షేమం, వికలాంగులు, వయోవృద్ధులు ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల సాధికారత శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రాజేందర్‌రెడ్డి శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌తో పాలకుర్తి నియోజకవర్గానికి సంబంధించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతోపాటు వివిధ అంశాలపై స్నేహపూర్వకంగా చర్చించినట్లు తెలిపారు. అలాగే నియోజకవర్గ ప్రజల సంక్షేమం, అభివృద్ధికోసం సమన్వయంతో ముందుకు సాగాలని మంత్రి ఆకాంక్షించారు.

## రాష్ట్ర మహిళాకమిషన్ చైర్‌పర్సన్‌ను కలిసిన ఎమ్మెల్యే

**పాలకుర్తి, అక్టోబరు 3 ప్రభాతవార్త :** హైదరాబాద్‌లో ఇటీవల తెలంగాణ రాష్ట్ర మహిళాకమిషన్ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన నేరెళ్ల శారదను పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నేరెళ్ల శారదకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహిళల హక్కుల పరిరక్షణ, వారిసంక్షేమం, సాధికారతకోసం తెలంగాణ రాష్ట్రమహిళా కమిషన్ చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఈ సందర్భంగా స్నేహపూర్వకంగా చర్చించారు. మహిళలకు అండగా నిలుస్తూ, వారిసమస్యల పరిష్కారానికి కృషిచేయాలని ఆకాంక్షిస్తూ నేరెళ్ల శారదకు వారు శుభాకాంక్షలు తెలిపారు.



# జనగామ వార్త

## పట్టణంలో రెండుఫీడర్ల పరిధిలో విద్యుత్‌సరఫరాలో అంతరాయం

**- జనగామ టౌన్-I అసిస్టెంట్ ఇంజనీర్ బి.సౌమ్య**

జనగామ, అక్టోబరు 3 ప్రభాతవార్త :

జనగామ పట్టణ పరిధిలోని 11కేవీ గీతానగర్, గిర్నిగడ్డ ఫీడర్లలో ఏబీస్విచ్‌ల ఏర్పాటు పనులు చేపట్టనున్నట్లు విద్యుత్‌శాఖ జనగామ టౌన్-1 అసిస్టెంట్ ఇంజనీర్ బి.సౌమ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పనుల కారణంగా ఆయా ఫీడర్ల పరిధిలోని పలుప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుందన్నారు. 11కేవీ గీతానగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు. ఈ సమయంలో ఓల్డ్ ఆంధ్రాబ్యాంక్, నల్లమాసు లక్ష్మయ్య గల్లీ, పోస్టాఫీస్, మున్సిపల్ కార్యాలయం, ఎంఆర్ఓ కార్యాలయం, లక్ష్మీబాయికుంట, ఏఎన్ఆర్ అపార్ట్‌మెంట్స్, పద్మాలయ రెసిడెన్సీ తదితర ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. అదేవిధంగా 11కేవీ గిర్నిగడ్డ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుంది. గిర్నిగడ్డ, గోడౌన్, ఇవాంజికల్ చర్చి, వడ్లకొండరోడ్, లేబర్ అడ్డా, గాంధీనగర్, వంశీవాటర్ ప్లాంట్, గీతవాటర్ ప్లాంట్, ఏబీవీ డిగ్రీకళాశాల, ఎల్ఐసీ కార్యాలయం, కోర్టు, రిజిస్ట్రేషన్ కార్యాలయం పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోనుందని తెలిపారు. ఏబీ స్విచ్‌ల ఏర్పాటు పనులను సురక్షితంగా, త్వరితగతిన పూర్తి చేసేందుకు సంబంధిత వినియోగదారులు విద్యుత్‌శాఖ సిబ్బందికి సహకరించాలని జనగామ టౌన్-1 అసిస్టెంట్ ఇంజనీర్ బి.సౌమ్య కోరారు. ముందస్తు సమాచారం మేరకు వినియోగదారులు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని ప్రకటన ద్వారా సూచించారు.

## ఎమ్మెల్సీ ఓటర్లజాబితాలో పేరునమోదు చేసుకోండి

**- కాంగ్రెస్ వైఫల్యాలకు ఓటుతో సమాధానం చెప్పాలి**

దేవరుప్పుల, అక్టోబరు 3 ప్రభాతవార్త :



అర్హత కలిగిన పట్టబద్రులు వెంటనే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ల జాబితాలో తమ పేరునమోదు చేసుకోవాలని ఉస్మానియా విద్యార్థి జేఏసీనేత ఇప్ప పృథ్వీరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం దేవరుప్పులలో ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వందరోజుల్లో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని, నిరుద్యోగ భృతిఅందిస్తామని నిరుద్యోగ యువతను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి త్వరలో జరగనున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు నిరుద్యోగ యువత భవిష్యత్తుకు, పట్టభద్రుల ఆకాంక్షలకు సంబంధించిన ప్రజాతీర్పు అని అన్నారు. తమఓటు హక్కును వినియోగించుకోవడం ద్వారా ప్రభుత్వాన్ని ప్రశ్నించే అవకాశం పట్టభద్రులకు ఉందన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటువేయాలంటే ముందుగా ఓటర్ల జాబితాలో పేరునమోదు చేసుకోవడం అత్యంత ముఖ్యమని పృథ్వీరెడ్డి అన్నారు. అర్హత కలిగిన పట్టభద్రులు నవంబర్ 6వ తేదీలోపు తమపేర్లను నమోదు చేసుకోవాలని కోరారు.

## కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

**బచ్చన్నపేట, అక్టోబరు 3 ప్రభాతవార్త :** చేర్యాల వ్యవసాయ మార్కెట్‌కమిటీ చైర్మన్‌గా నియమితులైన రాష్ట్రకాంగ్రెస్ యువనాయకుడు కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డిని బచ్చన్నపేట మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో బచ్చన్నపేట మండలానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ నాయకులు జంగిటి విద్యానాథ్, జిల్లా సందీప్, ఎద్దు హరిష్, నీల రమేష్, అంబాల అగయ్యగౌడ్, గుర్రుపు బాలరాజు, చేరుకురి శ్రీనివాస్, బొట్టుగణేష్, గనిగౌడ్, మాట్టి బాలరాజు, కార్యకర్తలు పాల్గొని ప్రశాంత్‌రెడ్డికి అభినందనలు తెలిపారు.

## సమ్మేటివ్ అసెస్మెంట్ బాహ్య మూల్యాంకనం ప్రారంభం

**నర్సంపేట, అక్టోబర్ 3, ప్రభాతవార్త**



పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నర్సంపేట మండలానికి సంబంధించిన 12 పాఠశాలలకు చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థుల సమ్మేటివ్ అసెస్మెంట్ బాహ్య మూల్యాంకనం శనివారం ప్రారంభించారు .ఈ బాహ్య మూల్యాంకనంలో 9 మంది అసిస్టెంట్ ఎగ్జామినర్స్ బాహ్య మూల్యాంకనము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్యాంప్ ఆఫీసర్ గా బిక్షపతి, ఎంఈఓ నర్సంపేట ఎవల్యూషన్ సెంటర్ ఇన్చార్జిగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఐ రామకృష్ణ వ్యవహరించారు. కార్యక్రమంలో సిఆర్పిలు రవీందర్ సుధీర్, అనిల్, శ్రావణ్,ఎంఐఎస్ కోఆర్డినేటర్ భరత్ పాల్గొన్నారు.

## ఆర్టీసీ డిపోలో ఎన్నికల ప్రచారం

**నర్సంపేట, అక్టోబర్ 3, ప్రభాతవార్త**



పట్టణంలోని ఆర్టీసీ డిపోలో ఎన్ఎంయూ, టీఎంయూ, ఈ యు, సంఘాల జేఏసీ కి మద్దతు ఇవ్వాలని ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు నర్సంపేట మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వేముల సాంబయ్య గౌడ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో కార్యదర్శి పిఎన్ రావుతో పాటు కార్మిక సంఘాల నాయకులతో కలిసి కాగడ, బస్సు గుర్తులకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టిసి డిపో మిత్రపక్షాల నాయకులు యాదయ్య, బాబు, శ్రీలత, శంకరయ్య, ఎండి పాషా మహిళా ఉద్యోగులు కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు వేముల సారంగం గౌడ్, నర్సంపేట విద్యార్థి సంఘం అధ్యక్షులు కటారి ఉత్తమ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## సోలార్ ప్యానల్‌పై అవగాహన సదస్సు

**నర్సంపేట, అక్టోబర్ 3, ప్రభాతవార్త**




పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ, రెడ్ కో ఆధ్వర్యంలో ప్రధానమంత్రి సూర్య గర్ ముఫ్త్ బిజిలి యోజన పథకంలో భాగంగా ఇంటి కప్పులపై సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసుకుని 25 సంవత్సరాల పాటు ఉచిత విద్యుత్ పొందే సోలార్ ప్యానల్ పై అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సదస్సులో మీ ఇంటికి తగిన సోలార్ ప్యానల్ ఏర్పాటుకు సంబంధించిన వివిధ కంపెనీల ప్రతినిధులు ఏర్పాటుకు కావలసిన ఆర్థిక సహాయం అందించడానికి వివిధ బ్యాంకుల ప్రతినిధులు విద్యుత్ శాఖ అధికారులు అందరూ అందుబాటులో ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్రీమతి పెండెం లక్ష్మీరామానంద్, మున్సిపల్ కమిషనర్ భాస్కర్, నర్సంపేట డివిజనల్ ఇంజనీర్ పి. తిరుపతి, రెడ్కో వరంగల్ జిల్లా మేనేజర్ జి. రాజేందర్, మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు, బ్యాంకు సిబ్బంది, వినియోగదారులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

**నర్సంపేట, అక్టోబర్ 3, ప్రభాతవార్త**

మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని విజ్ డమ్ ప్రిన్సిపాల్ జావెద్ అన్నారు. శనివారం పట్టణంలోని విజ్ డమ్ హై స్కూల్, నర్సంపేటలో ఎన్ సి సి క్యాడెట్లు పాఠశాల పరిసరాలు మరియు చుట్టుపక్కల ప్రాంతాల్లో శుభ్రత కార్యక్రమాన్ని చేపట్టి, పరిశుభ్రత, ఆరోగ్యం, సామాజిక బాధ్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్ కుమార్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిక

**నల్లబెల్లి, అక్టోబర్ 3, ప్రభాతవార్త**



మండలంలోని నారక్కపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ క్రియాశీల కార్యకర్తలు మిడిదొడ్డి రాజకుమార్, బానోతు వీరన్న నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పైనాల అశోక్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు వద్దూరి రమేష్, బీసీ సెల్ మండల ఉపాధ్యక్షులు కుంచాల రాజు, గౌరవ అధ్యక్షులు తిప్పని చేరాలు, గ్రామ ఉపాధ్యక్షులు శ్రీపతి కుమారస్వామి, గౌరవ సలహాదారులు రాజిరెడ్డి మెర్గ్ మల్లయ్య, ఎస్సీ గ్రామ అధ్యక్షులు మామిడి కృష్ణ, మాజీ వార్డు సభ్యులు కోడూరు లింగమయ్య, నాయకులు ముత్నేని రాజకుమార్, గొట్టిముక్కుల శ్రీకాంత్ పాల్గొన్నారు.

## మూడుచెక్కలపల్లి ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన ఐటిడిఏ పీవో

**నల్లబెల్లి, అక్టోబర్ 3, ప్రభాతవార్త**



మండలంలోని మూడుచెక్కలపల్లి ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలను ఐటిడిఏ పీవో లెనిన్ వత్సల్‌టోప్పో శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.తరగతి గదులు, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, పాఠశాల పరిసరాల పరిశుభ్రత, వసతులు, భోజన వసతులు, మెనూ అమలు తదితర అంశాలను పరిశీలించారు. విద్యా ప్రమాణాలకు సంబంధించిన అంశాలపై పాఠశాల సిబ్బందితో సమగ్రంగా వివరాలు తెలుసుకున్నారు. అలాగే పాఠశాలలోని లైబ్రరీ, సైన్స్ ల్యాబొరేటరీలను పరిశీలించి, విద్యార్థులకు అందుబాటులో ఉన్న విద్యా వనరులను సద్వినియోగం చేసుకునేలా చేస్తున్న కృషిని అభినందించారు. ముఖ్యంగా 10వ తరగతి విద్యార్థులతో పీఓ స్వయంగా తరగతి గదిలో మాట్లాడి, వారి విద్యాభ్యాసం, చదువులో ఎదురవుతున్న సమస్యలు, అవసరాలు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల నుంచే నేరుగా సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి అవసరమైన సూచనలు చేశారు. విద్యార్థులు తమకు ఎదురయ్యే సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని, పాఠశాలలో అందుబాటులో ఉన్న అన్ని సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. క్రమశిక్షణతో, పట్టుదలతో చదివి ఉత్తమ విద్యా ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిటిడివో ఏ.నారాయణ రెడ్డి, ఏసీఎంవో ఎం. శ్రీనివాస్, స్పోర్ట్స్ ఆఫీసర్ బి. దేవుల, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.రామయ్య, డిప్యూటీ వార్డెన్ వీరమ్మ, ఉపాధ్యాయులు,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి సర్పంచ్ ఆర్థిక సహాయం

**దుగ్గొండి, అక్టోబర్ 3, ప్రభాతవార్త**

మండలంలోని నాచినపల్లి గ్రామానికి చెందిన గోవిందు లక్ష్మి మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను సర్పంచ్ పెండ్యాల రాజు శనివారం పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ పరామర్శలో ఉప సర్పంచ్ నగరమైన కట్టయ్య, వార్డు సభ్యులు మంద నరసయ్య, ఎర్రెల్లి రాజేందర్, నర్రా రమణారెడ్డి, రత్నాకర్ రెడ్డి రఘు, తప్పెట లక్ష్మీనారాయణ, పుచ్చకాయల శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ నాది వెంకటేశ్వర్లు, రంగయ్య, గోవింద నరసయ్య, గోవింద కొమురయ్య, పులి మల్లయ్య తదితరులు ఉన్నారు.



# నర్సంపేట వార్త

## నీటి ఎద్దడిని నివారించాలి

**దుగ్గొండి, అక్టోబర్ 3, ప్రభాతవార్త**



గ్రామంలో నెలకొన్న నీటి ఎద్దడి సమస్యను నివారించాలని సర్పంచ్ మోదం శ్రీలత అన్నారు. శనివారం మండలంలోని తిమ్మంపేట గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో వారు మాట్లాడుతూ గ్రామానికి రావలసిన మిషన్ భగీరథ నీరు పంపింగ్ కావడం లేదన్నారు. గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న నీటి ఎద్దడిని పరిగణలోకి తీసుకొని లక్నపల్లి మీదుగా గిర్నిబావికి వెళుతున్న మిషన్ భగీరథ పైప్ లైన్ కు కనెక్షన్ ఇచ్చి లక్నపల్లి నుండి తిమ్మంపేట వరకు పైప్ లైన్ వేసి మా గ్రామానికి సరిపడా మిషన్ భగీరథ నీరు అందించుటకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం సర్పంచ్ ఆధ్వర్యంలో ఆర్‌డబ్ల్యుఎస్ డిఈ దేవేందర్ రెడ్డికి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఏఈ మంగీలాల్,పంచాయతీ కార్యదర్శి శశిధర్, వెటర్నరీ డాక్టర్ శరత్,ఉప సర్పంచ్ దిలీప్ రెడ్డి,వార్డు మెంబర్లు కునూరు సతీష్, భాష బోయిన సురేష్,ఎర్ర నాగరాజు , రాజేందర్,బొంత రఘు, భూమ కవిత,మేక సుమలత, గ్రామ సభకు హాజరైన వివిజిరామ్జి టిఏ, గ్రామ ప్రజలు,అధికారులు పాల్గొన్నారు.

## పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటును నమోదు చేసుకోవాలి

**దుగ్గొండి, అక్టోబర్ 3, ప్రభాతవార్త**



ప్రతి ఒక్క పట్టభద్రుడు ఎమ్మెల్సీ ఓటును నమోదు చేసుకోవాలని మండల పార్టీ అధ్యక్షులు సుకినె రాజేశ్వరరావు అన్నారు. దుగ్గొండి మండల గ్రాడ్యుయేట్స్ ఓటర్ల నమోదు కార్యక్రమానికి మండల ఇన్చార్జిగా సానబోయిన రాజ్ కుమార్ ఎన్నారై ని మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కమిటీ సమావేశంలో మాట్లాడుతూ దివంగత మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గతంలో మండలంలో క్లస్టర్ ఇన్చార్జిలు, గ్రామ ఇన్చార్జిలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, సర్పంచులు, మాజీ సర్పంచులు, గ్రాడ్యుయేట్స్ గ్రామ ఇన్చార్జిలను కమిటీలుగా ఏర్పాటు చేసి ఓటర్ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేసిన సందర్భాలు ఉన్నాయన్నారు. అదేవిధంగా కమిటీలను ఏర్పాటు చేసుకొని మండలంలో సుమారుగా 2200 వందల పైచిలుకు ఓటర్లు ఉన్నారన్నారు. కొత్త పాత అనకుండా అందరూ గ్రాడ్యుయేట్స్ ఓటర్ నమోదు చేసుకోవాల్సిందిగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కాట్లకోమల భద్రయ్య, క్లస్టర్ ఇంచార్జ్ లు మాజీ ఎంపిటిసి కంచరకుంట్ల శ్రీనివాస్ రెడ్డి, తోటకూరి రాజు, గ్రామ ఇన్చార్జిలు గుండెకారి రవికుమార్ బానోత్ రవీంద్ర నాయక్ కొలుగూరి మోహన్ రావు, సింగతి కార్తీక్ గుడిపల్లి జనార్దన్ రెడ్డి, నాగనబోయిన తిరుపతి, సర్పంచులు పరిపాటి రఘుపతి, చందర్, మాజీ సర్పంచులు ఉమేష్ రెడ్డి లింగన్న, గ్రామ పార్టీ అధ్యక్షులు మంద ఈశ్వర్, మర్రి చీరలు, లింగయ్య ,గొర్రె జనార్దన్ రెడ్డి,మురళి పాల్గొన్నారు.

## వన్యప్రాణుల సంరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి...

**డిప్యూటీ రేంజ్ అధికారి రత్న జ్యోతి**

చిట్యాల, అక్టోబర్ 3 ప్రభాతవార్త:

వన్యప్రాణుల సంరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అటవీశాఖ డిప్యూటీ రేంజ్ అధికారి రత్నజ్యోతి అన్నారు. వన్యప్రాణి వారోత్సవాలలో భాగంగా మండలంలోని జడల్ పేట గ్రామంలో నీ హైస్కూల్లో చెల్పూర్ రేంజ్, వెలిశాల ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. అడవుల సంరక్షణ, వన్యప్రాణులు, జీవవైవిధ్యం, పర్యావరణ సమతుల్యతలపై క్విజ్ పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందించినట్లు డిప్యూటీ రేంజ్ అధికారి రత్నజ్యోతి తెలిపారు. అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, ఫారెస్ట్ బీట్ అధికారులు శ్రీనివాస్, నరేష్ విద్యార్థులు పాల్గొన్నారు.



## గండి కామారంలో మూతపడిన ప్రభుత్వ పాఠశాలను పునఃప్రారంభించాలి...

**డీఈఓకు వినతిపత్రం అందజేసిన కుల సంఘాల జేఏసీ నాయకులు..**

మహాముత్తారం, అక్టోబర్ 3, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలోని గండి కామారం గ్రామంలో మూతపడిన ప్రభుత్వ పాఠశాలను తక్షణమే పునఃప్రారంభించాలని కుల సంఘాల జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు జేఏసీ జిల్లా చైర్మన్ పీక కిరణ్, జిల్లా కోకన్వీనర్ రామగిరి రాజు ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖాధికారికి వినతిపత్రం అందజేశారు. పాఠశాల మూతపడటంతో గ్రామంలోని పేద, ఎస్సీ, ఎస్టీ, బీసీ బలహీన వర్గాల విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న పిల్లలు, ముఖ్యంగా బాలికలు రోజూ మైళ్ల దూరం కాలినడకన లేదా ఇతర గ్రామాలకు ప్రయాణించి వెళ్లాల్సి రావడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచే పాఠశాలను పునఃప్రారంభించి, ఉపాధ్యాయులను నియమించాలని కోరారు. పాఠశాలలో తాగునీరు, విద్యుత్ వంటి కనీస సౌకర్యాలను వెంటనే కల్పించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ పీక కిరణ్, జిల్లా కోకన్వీనర్ రామగిరి రాజుతో పాటు నాయకులు పంగ సంపత్, పులియాల సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రతాపగిరిలో కాటారం పోలీసుల కార్డన్ అండ్ సెర్చ్..

**సైబర్ మోసాలు, గంజాయిపై అప్రమత్తత..!**

**శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా ముమ్మర తనిఖీలు...**

**అత్యవసర సమయాల్లో డయల్ 112 సేవలను వినియోగించుకోవాలని సూచన...**

కాటారం, అక్టోబర్ 3, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రతాపగిరి గ్రామంలో పోలీసులు కార్డన్ అండ్ సెర్చ్ (తనిఖీలు) నిర్వహించారు. గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల నివారణతో పాటు ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టారు. సుమారు 60 మంది స్థానిక ప్రజల భాగస్వామ్యంతో ప్రధాన రహదారులు, నివాస ప్రాంతాలు, అనుమానాస్పద ప్రదేశాలలో ఈ తనిఖీలు కొనసాగాయి. ప్రస్తుత కాలంలో పెరుగుతున్న సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. గుర్తుతెలియని కాల్స్, మెసేజ్‌లు, నకిలీ ఆన్‌లైన్ పెట్టుబడి ఆఫర్లను నమ్మవద్దని.. ఓటీపీ , ఏటీఎం పిన్ , బ్యాంకు ఖాతా వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దని స్పష్టం చేశారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 నంబర్‌కు లేదా సంబంధిత వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని కోరారు. దొంగతనాలు, దాడులు, రోడ్డు ప్రమాదాలు లేదా ఇతర అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు ప్రజలు భయపడకుండా వెంటనే డైల్ 112 సేవలను ఉపయోగించుకుని పోలీసుల సహాయం పొందవచ్చని వివరించారు. మాదకద్రవ్యాల (గంజాయి) వినియోగం వల్ల జ్ఞాపకశక్తి, ఏకాగ్రత దెబ్బతినడంతో పాటు భవిష్యత్తు నాశనమవుతుందని హెచ్చరించారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని, గంజాయి విక్రయాల సమాచారం తెలిస్తే పోలీసులకు తెలపాలని కోరారు. గ్రామంలో శాంతిభద్రతలను కాపాడేందుకు ప్రజలు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాటారం ఎస్ హెచ్ ఓ సి.హెచ్. శ్రీనివాస్, ఎస్సై 2 జె. మహేష్, ప్రతాపగిరి సర్పంచ్ పూర వెంకటేశ్వర్ రావు, పోలీస్ సిబ్బంది మరియు టీజీఎస్పీ సిబ్బంది పాల్గొన్నారు.






## బొగ్గు గనుల పరిసర ప్రాంతాల్లో భారీ నిర్మాణాలు

**- ప్రజల ప్రాణ భద్రతపై అధికారుల నిశ్శబ్దం ఎందుకు?**

**- భూపాలపల్లి భవన నిర్మాణం, సెల్లార్ తవ్వకాలపై సమగ్ర సాంకేతిక విచారణ చేపట్టాలి**

**- జాతీయ వినియోగదారుల హక్కుల సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.పి.కె. సాగర్ డిమాండ్**

భూపాలపల్లి, అక్టోబర్ 3, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం నడిబొడ్డున నిర్మించిన బహుళ అంతస్తుల వ్యాపార సముదాయం, వైద్యశాల, సెల్లార్ నిర్మాణాల సురక్షి తమా ప్రజల్లో అనేక అనుమానాలు, భయాలు వ్యక్తమవుతున్నాయని జాతీయ వినియోగదారుల హక్కుల మండలి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.పి.కె. సాగర్ వ్యక్తం చేశారు. గత ఇరవై ఏళ్లుగా లేని సెల్లార్ నిర్మాణాలకు ఇప్పుడు అనుమతులు ఎలా ఇచ్చారని, బొగ్గు గనుల ప్రభావిత ప్రాంతంలో భారీ తవ్వకాలు జరపడం ప్రజల ప్రాణ భద్రతకు ముప్పని ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.

### ప్రధాన డిమాండ్లు ముఖ్యాంశాలు:

భూగర్భ గనుల మ్యాప్‌లతో పరిశీలించాలి, పట్టణ పరిధిలోని పాత భూగర్భ గనుల ఖాళీలు ఈ నిర్మాణ స్థలానికి ఎంత దూరంలో ఉన్నాయో సింగరేణి సంస్థ అధికారిక మైన్ ప్లాన్స్ ఆధారంగా భూమి కొలతలు చేసి స్పష్టం చేయాలి. తవ్వకాల లోతుపై అధికారిక కొలతలు , ప్రవారంలో ఉన్నట్లుగా భూమిలో అత్యంత లోతు వరకు తవ్వకాలు జరిపారా? లేదా? అనే దానిపై సర్వేయర్లచే అధికారిక కొలతలు తీయాలి. మట్టి స్వభావం, భూగర్భ జలాల పరిస్థితిని స్వతంత్ర నిపుణులతో తనిఖీ చేయించాలి.

### చట్టబద్ధ అనుమతుల ప్రదర్శన:

బొగ్గు గనుల భద్రతా చట్టాల ప్రకారం గనుల భద్రతా డైరెక్టర్ జనరల్ ,సింగరేణి సంస్థ నుండి పొందిన సాంకేతిక అనుమతులు, అభ్యంతరం లేని ధృవీకరణ పత్రాలను (ఎన్.ఓ.సి) ప్రజల ముందు ఉంచాలి.

సాంకేతిక ధృవీకరణ నివేదికలు బయటపెట్టాలి.భవన నిర్మాణ నాణ్యత, సిమెంట్ మిశ్రమం, ఇనుప రాడ్ల వాడకం, పిల్లర్ల దృఢత్వం, భవన నిర్మాణ ఇంజనీరింగ్ నివేదికలను సమగ్రంగా పరిశీలించాలి.

### ప్రారంభోత్సవానికి ముందే సంయుక్త తనిఖీలు:

గతంలో ఇచ్చిన ఫిర్యాదులపై చేపట్టిన తనిఖీ వివరాలను వెల్లడించాలి. వేలాది మంది ప్రజలు వచ్చే ఈ వ్యాపార సముదాయం ప్రారంభోత్స వానికి ముందే పురపాలక, అగ్నిమాపక, గనుల భద్రతా అధికారులతో కూడిన సంయుక్త కమిటీ చేత సమగ్ర తనిఖీలు పూర్తి చేయాలి.

"మా లక్ష్యం పట్టణాభివృద్ధికి అడ్డుపడటం కాదు - ప్రజల ప్రాణాలను కాపాడటమే. "ప్రజల భద్రత ముఖ్యం... వ్యాపారం తర్వాతే" అనే సూత్రాన్ని అధికారులు గుర్తుంచుకోవాలి. సాంకేతిక భద్రతా నివేదికలు వచ్చే వరకు తొందరపాటు నిర్ణయాలు తీసుకోకూడదు."

## పౌష్టికాహారంతోనే ఆరోగ్యవంతమైన సమాజం

**- మున్సిపల్ వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్**

**- గర్భస్థ శిశువుకు మొదటి వెయ్యి రోజులు ఎంతో కీలకం**

**- జిల్లా సంక్షేమాధికారి జి మల్లేశ్వరి**

**- తల్లులు ఆరోగ్యకరమైన ఆహారంపై అవగాహన పెంచుకోవాలి: డా.రోహిణీలత**

**- సీడీపీఓ కార్యాలయంలో ఘనంగా పోషణ మాసోత్సవాలు**

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

పౌష్టికాహారంతోనే ఆరోగ్యవంతమైన సమాజం సాధ్యమని మున్సిపల్ వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్ అన్నారు. 9వ జాతీయ పోషణ మాసం కార్యక్రమాల్లో భాగంగా భూపాలపల్లి మండల స్థాయి పోషణ మాసం కార్యక్రమాన్ని ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా సంక్షేమాధికారి జి మల్లేశ్వరితో కలిసి మున్సిపల్ వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మన అంగన్వాడీ - మన బాధ్యత అనే థీమ్‌తో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తల్లులు, పిల్లల్లో రక్తహీనత నివారణ, పిల్లలు తక్కువ బరువుతో పుట్టకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అంగన్వాడీ టీచర్లు, సూపర్ వైజర్లు అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు. 0-5 సంవత్సరాల పిల్లల బరువు, ఎత్తును ప్రతి నెలా పరిశీలించి పోషకాహార లోపం ఉన్న పిల్లలను గుర్తించి బాలామృతం ప్లస్ అందించడం పట్ల వైస్ చైర్మన్ హర్షం వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా సంక్షేమాధికారి జి మల్లేశ్వరి మాట్లాడుతూ గర్భస్థ శిశువు దశ నుంచి బిడ్డకు రెండు సంవత్సరాల వయస్సు వరకు ఉన్న మొదటి వెయ్యి రోజుల ప్రాముఖ్యతపై ప్రతి తల్లికి అవగాహన కల్పించాలన్నారు. పిల్లలకు వైవిధ్యమైన ఆహారం, కాలానుగుణంగా లభించే కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు అందించాలని, పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఆరోగ్యకరమైన ఆహారంపై అవగాహన అవసరమని మెడికల్ ఆఫీసర్‌డా. రోహిణీలత తెలిపారు. తల్లులు పిల్లలకు అందించాల్సిన పోషకాహారం, రక్తహీనత నివారణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా ఆరు నెలల చిన్నారులకు అన్నప్రాసనలు, మూడు సంవత్సరాల పిల్లలకు అక్షరాభ్యాసాలు నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు వి. అరుణ, కె. రజిత, పి. లక్ష్మీ, ఎ. రాజేశ్వరి, ఐదు సెక్టార్లకు చెందిన అంగన్వాడీ టీచర్లు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.





# కాంగ్రెస్ సొంత గూటిలో 30 యేండ్ల కష్టానికి గుర్తింపు లేదా?

**-త్వరలో నామినేటెడ్ కార్పొరేషన్ చైర్మన్ నియామకాలు**

**-మహబూబాబాద్‌కు రెండు పదవులపై ఆశలు**

**-తెరపైకి ముగ్గురు**



**గార్ల, అక్టోబర్ 3, ప్రభాతవార్త:**

రాష్ట్రవ్యాప్తంగా నామినేటెడ్ పదవుల భర్తీపై కాంగ్రెస్ అధిష్టానం కసరత్తు ముమ్మరం చేసింది. భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ సొంత గూటిలో 30 యేండ్ల కష్టానికి గుర్తింపు ఉంటుదని నాయకులలో ఆశలు చిగురిస్తు న్నాయి. ఆది నుండి పార్టీ జెండా మోసిన వారికి 80శాతం, కొత్త వారికి 20శాతంగా తీసుకునే ఫార్ములాతో పదవులు ఇవ్వాలని ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నిర్ణయించినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ లెక్కన చూస్తే మహబూబాబాద్ పార్లమెంట్ స్థానానికి రెండు రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ పదవులు వచ్చే అవకాశం ఉంది.

రేసులో ఉన్న ముగ్గురు:

1. జెన్నారెడ్డి భరత్ చంద్రారెడ్డి పార్టీ సొంత గూటిలో 10 యేండ్లుగా జిల్లా అధ్యక్షులుగా పనిచేసిన సీనియర్ నేత. 2. ధనియాకుల రామారావు ప్రాంతీయ, ఇతర పార్టీల నుండి ఆఫర్లు వచ్చినా లెక్క చేయక పార్టీ అధికారంలో ఉన్నా లేకపోయిన గత 30యేండ్లుగా కాంగ్రెస్ పార్టీనే అంటిపెట్టుకుని పార్టీ పిరాయింపుకు పాల్పడకుండా తల్లీ లాంటి కాంగ్రెస్ పార్టీలోనే పనిచేస్తున్న బీసీ నేత, గార్ల మండలంలో వార్డు సభ్యుడి నుండి మండల అధ్యక్షుడి వరకు పనిచేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవడంలో కీలకం. 3. బెల్లయ్య నాయక్ లంబాడి హక్కుల అధ్యక్షుడు, ఎస్టీ నేత. తెలంగాణ ఏర్పడినప్పటి నుండి బయ్యారం -ఇల్లందు నియోజకవర్గంలో 2014, 2018, 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పెద్దల సలహాలతో మూడు సార్లు ఇల్లందులో కాంగ్రెస్ పార్టీని గెలిపించడంలో బీసీ నాయకుడు రామారావు కీలకంగా పనిచేశారు. 30 ఏళ్లు జెండా మోసిన కార్యకర్తలను కాదని, పూటకో పార్టీ మారే వారికి పదవులు కాకుండా, కాంగ్రెస్ పార్టీలోనే సుధీర్ఘ కాలంగా కష్టపడుతున్న కార్యకర్తలకు గుర్తింపు కల్పించాలని కాంగ్రెస్ అధిష్టానంను కాంగ్రెస్ నాయకులు వినయ నిమ్రతలతో కోరుకుంటున్నారు. చిగురిస్తున్న ఆశలు బలపడుతాయో లేదో వేచి చూడాలి.

# మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## రైతులకు కుసుమ విత్తనాల పంపిణీ



**మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 3, ప్రభాతవార్త:**

మండలంలోని పలు గ్రామాల రైతులకు శనివారం జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ స్నేహాశబరీష్ కుసుమ విత్తనాలను పంపిణీ చేశారు. నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్-2026పథకం ద్వారా నూనె గింజల ఉత్పత్తుల పెంపకాన్ని ప్రొత్సహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి విజయచంద్ర, డివిజన్ ఏడిఏ శ్రీనివాసరావు, మండల వ్యవసాయ అధికారి ఎన్. తిరుపతిరెడ్డి, ఏఈవోలు పున్నమి, వినూష, టెక్నికల్ ఏవో రాంజి, రైతులు కొత్త కార్తీక, భావ్‌సింగ్, కిషన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## భూముల రీ సర్వేలో రైతులు అందుబాటులో ఉండాలి

**గార్ల, అక్టోబర్ 3, ప్రభాతవార్త:**



మండల వ్యాప్తంగా నిర్వహిస్తున్న సమగ్ర భూమి రీసర్వే, ఈ భూముల రీ సర్వేకు రైతులు అందుబాటులో ఉండాలని గోపాలపురం గ్రామ పాలనా అధికారి ఈ. సోమయ్య, మండల సర్వేయర్ కార్తీక్‌లు అన్నా రు. శనివారం భూముల రీసర్వే ను వారు ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం దీర్ఘకాలంగా ఉన్న భూవివాదాలకు శాశ్వత పరిష్కారం చూపడానికి, స్పష్టమైన, పారదర్శకమైన యాజమాన్య రికార్డులను ఏర్పాటు చేయడానికి మండల వ్యాప్తంగా సమగ్ర భూమి రీసర్వేను నిర్వహిస్తోందని అన్నారు. భూముల రీ సర్వే ప్రభుత్వం నిర్దేశించే సమయం వరకు నిరంతరంగా కొనసాగుతుందని, ఈ రీసర్వేకు రైతుల సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పినిరెడ్డిగూడెం సర్పంచ్ కేలోత్ వీరన్న, రైతులు ఇమ్మడి గోవింద్, ధనియాకుల రామారావు, ఇందుర్తి వెంకటరెడ్డి, తదితర రైతులు పాల్గొన్నారు.

## జగన్ తండాలో కార్డన్ సెర్చ్ -నాటుసారా, పానకం స్వాధీనం



**బయ్యారం, ప్రభాతవార్త, అక్టోబర్ 3:**

బయ్యారం పోలీస్ స్టేషన్ పరిధిలోని జగ్న తండాలో సీఐ రవీందర్ ఆధ్వర్యంలో ఎస్సైలు టి. ప్రశాంత్ బాబు సాయి కుమార్ పోలీస్ సిబ్బంది కలిసి శనివారం కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ తనిఖీల్లో 6 లీటర్ల నాటుసారా, 200 లీటర్ల బెల్లం పానకం స్వాధీనం చేసుకుని, అక్రమ తయారీకి పాల్పడుతున్న కాశీరాం, హచ్చా అనే ఇద్దరిపై కేసు నమోదు చేశారు. సీఐ రవీందర్ మాట్లాడుతూ నాటుసారా, గంజాయి, చెడు వ్యసనాలకు యువత దూరంగా ఉండాలని సూచించారు. పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద కాల్స్, లింకుల విషయంలో జాగ్రత్త వహించాలని అవగాహన కల్పించారు. అక్రమ కార్యకలాపాలపై తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు.

## జీవ నియంత్రణ పద్ధతులు అవలంభించాలి



**గార్ల, అక్టోబర్ 3, ప్రభాతవార్త:**

రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించి జీవన ఎరువులు, జీవ నియంత్రణ పద్ధతులు అవలంభించి పంటలను సాగు చేసుకొని అధిక లాభాలు పొందాలని మండల వ్యవసాయ అధికారి కావటి రామారావు రైతులకు సూచించారు. శేరిపురం గ్రామంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ(ఆత్మ)ఏర్పాటు చేసిన జీవన ఎరువులు, జీవ నియంత్రణ పద్ధతులు అవలంభించి సాగు చేస్తున్న ప్రత్తి పంట క్షేత్ర ప్రదర్శన లో ఆయన జీవన ఎరువులు, జీవ నియంత్రణ పద్ధతులపై అవగాహన కల్పించారు. రైతులు రసాయన ఎరువుల వాడకం తగ్గించి నేలను, పర్యావరణా న్ని సంరక్షి ంచాలని, రసాయన ఎరువులు విచక్షణ రహితంగా వాడకుండా వాటి స్థానంలో సేంద్రియ, జీవన ఎరువులు వాడకం ద్వారా నేల యొక్క భౌతిక స్థితి మెరుగు పడుతుందని, నేల నీటి నిల్వ సామర్థం పెరుగడమే కాక పర్యావరణానికి మేలు చేకూరుతుందన్నారు. రసాయన ఎరువులు మోతదుకు మించి వాడితే నేల చౌడు బారి పంటలకు ప్రతి కూలంగా మారుతుందని తెలిపారు. యాజమాన్య పద్ధతులు సాంకేతిక సలహాల కొరకు వ్యవసాయ అధికారులను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి రాజ్యలక్ష్మి, రైతులు తదితరులున్నారు.

## కొత్తపేటలో ఆదివాసీ గ్రామ పెద్దల ఏకగ్రీవ ఎన్నిక



**బయ్యారం, ప్రభాతవార్త, అక్టోబర్ 3:**

బయ్యారం మండలం కొత్తపేట గ్రామంలో ఆదివాసీ కమ్యూనిటీ ఆధ్వర్యంలో గ్రామ పెద్దల ఎంపిక కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గంగమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో గ్రామానికి నూతన నాయకులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గంగమ్మ తల్లి సాక్షి గా కుల పెద్దలు గ్రామస్తుల సమక్షంలో నిర్వహించిన ఈ ఎన్నికల్లో కొత్తపేట నూతన దొరగా మెస్సు రాజేష్, పటేల్‌గా వట్టం వెంకటేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే పెద్దమనుషులుగా వీసం రామ్మూర్తి, మెస్సు రాజాలను, కుల సమన్వయకర్తలుగా మెస్సు సురేష్, ధనసరి వీరభద్రంలను నియమించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ తమ పూర్వీకుల నుంచి వస్తున్న సంస్కృతీ సాంప్రదాయాలను, పురాతన ఆచారాలను కాపాడుకుంటూ రాబోయే తరాలకు అందించాల్సి న బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ యూత్ సభ్యులు చింత భార్గవ్, ఈసాల రాఘవేంద్ర, మెస్సు వివేక్, పూనెం సంతోష్, చుంచు పరమేష్, మెస్సు కోటేష్, ఈసం రాజీవ్, ధారం సాంబశివరావు, ఈసం భరత్‌లతో పాటు గ్రామ యువకులు పాల్గొన్నారు.

## 5న కొత్తపేటలో తుడుం దెబ్బ జిల్లా కార్యాలయం ప్రారంభం

**బయ్యారం, ప్రభాతవార్త, అక్టోబర్ 3:**



బయ్యారం మండలం కొత్తపేట పంచాయతీ పరిధిలో తుడుం దెబ్బ జిల్లా కార్యాలయాన్ని ఈ నెల 5వ తేదీన ఘనంగా ప్రారంభించనున్నట్లు తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు అలెం కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీల హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న తుడుం దెబ్బ సంస్థ కార్యకలాపాలను మరింత విస్తృతం చేసేందుకు ఈ జిల్లా ఆఫీస్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మహబూబాబాద్ జిల్లాలోని ఆదివాసీ ప్రజాసంఘాల నాయకులు, గిరిజన మేధావులు, ఆదివాసీ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి సంబంధించి అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తున్నట్లు, గిరిజనులందరూ ఐక్యంగా పాల్గొని తమ మద్దతు తెలపాలని ఆయన కోరారు.

## ఇంచార్జి ఎంపీఓ శ్రీనివాస్‌కు ఘన సన్మానం

**మరిపెడ, అక్టోబర్ 3, ప్రభాతవార్త:**

నేతావత్ పర్కజాల తండా గ్రామపంచాయతీలో నిర్వహించిన ప్రత్యేక గ్రామసభకు నూతన ఇంచార్జి ఎంపీఓ శ్రీనివాస్ హాజరయ్యారు. సర్పంచ్ బానోత్ కొండయ్య, అంగన్‌వాడీ టీచర్ బానోత్ కవిత ఆయనను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామపంచాయతీ అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాల్సి న అవసరం ఉందన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. గ్రామ అభివృద్ధి, పరిశుభ్రతతో పాటు ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, అంగన్‌వాడీ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మహిళ పట్ల అసభ్య ప్రవర్తన.. నిందితుడి అరెస్ట్

**మరిపెడ, అక్టోబర్ 3, ప్రభాతవార్త:**

మండలానికి చెందిన ఓ వివాహిత మహిళ ఒంటరిగా ఉన్న సమయంలో ఆమె పట్ల అసభ్యంగా ప్రవర్తించి ఇబ్బందులకు గురిచేసిన వీరారం గ్రామానికి చెందిన ఏర్పుల సురేష్ (32) పై మహిళ ఫిర్యాదు మేరకు అదనపు ఎస్సై మైబూబీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పరారీలో ఉన్న నిందితుడిని పోలీసులు శనివారం పట్టుకుని అరెస్ట్ చేసి నిందితుడిని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. అదనపు ఎస్సై మైబూబీ మాట్లాడుతూ.. మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం, దాడులు చేయడం వంటి చర్యలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మహిళల భద్రతకు విఘాతం కలిగించే వారిపై పోలీసులు నిరంతరం నిఘా ఉంచుతున్నట్లు తెలిపారు.

# ఎమ్మెల్యే సహకారంతో మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతాం

## జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు సతీష్ గౌడ్

నరసింహుల పేట సెప్టెంబర్ 3 ప్రభాతవార్త



డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రన్ నాయక్ సహకారంతో నరసింహుల పేట మండలాన్ని ఆదర్శ మండల తీర్చి దిద్దుతామని కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ నాయకులు చిర్ర సతీష్ గౌడ్ అన్నారు. శనివారం మండలంలోని పడమటి గూడెం గ్రామంలో సర్పంచ్ జక్కుల ఉప్పలయ్య ఉపసర్పంచ్ నరేష్ రెడ్డి కలిసి గ్రామంలో సమస్యలను తెలుసుకొని అనంతరం డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ సహకారంతో గుర్తించిన సమస్యలను ఎమ్మెల్యే సహకారంతో పరిష్కరించేందుకు కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వెంకన్న యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహబూబ్ బాషా, వార్డు సభ్యులు యాకయ్య, గ్రామస్తులు మధు సందీప్ రెడ్డి నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# కాలువ మరమ్మతుతో నిండిన పెద్ద చెరువు

## ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన రైతులు

నెల్లికుదురు అక్టోబర్ 03 ప్రభాతవార్త:



ఇటీవల కురిసిన రెండు వర్షాలకే నెల్లికుదురు పెద్ద చెరువు అలుగు పారే స్థాయికి నీరు చేరడంతో చెరువు జలకళను సంతరించుకుంది. స్థానిక ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ.39 లక్షల వ్యయంతో చేపట్టిన కట్టు కాలువ మరమ్మతులు, ఫీడర్ ఛానల్ ద్వారా వచ్చిన నీటితో చెరువు పూర్తిస్థాయిలో నిండింది. ఈ నీరు నెల్లికుదురు, రామన్నగూడెం రెండు గ్రామాల ఉమ్మడి చెరువుకు చేరడంలో స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు ఎమ్మెల్యే మురళీనాయక్ తో పాటు దివంగత జిల్లా నాయకులు కాసం లక్ష్మారెడ్డి, నెల్లికుదురు సర్పంచ్ పులి వెంకన్న, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మద్ది రాజేష్ మండల నాయకులు రావుల సతీష్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులకు రెండు గ్రామాల రైతాంగం కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా గ్రామస్తులు రైతులు కోరివిశెట్టి వెంకన్న, వడ్డేబోయిన బాబురావు, బండి శ్రీనివాస్, చీకటి సంధ్యారాణి, చీకటి జగదీష్ గౌడ్, మెరుగు వెంకటస్వామి, కార్యకర్తలు ఉన్నారు.

# జిల్లా రెడ్‌క్రాస్ వైస్ చైర్మన్ రాజ్ కుమార్‌కు సన్మానం

దుగ్గొండి, అక్టోబర్ 3, ప్రభాతవార్త



మండలంలోని వెంకటపురం గ్రామానికి చెందిన యువ నాయకులు సమాజసేవకులు శానబోయిన రాజ్ కుమార్ ముదిరాజ్ ఉమ్మడి వరంగల్ జిల్లా రెడ్ క్రాస్ వైస్ చైర్మన్గా నియమితులైన సందర్భంగా ముదిరాజ్ బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు,మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు, పిఆర్టియు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెట్టబోయిన రాజు,మండల మహేందర్, పూస రాజేందర్,కొక్కు సుమన్ లతో మిత్రులు పాల్గొన్నారు.

# సంక్షేమంతో పాటు అభివృద్ధికి పెద్ద పీట

## ఎమ్మెల్యే, భూక్య మురళి నాయక్

నెల్లికుదురు అక్టోబర్ 03 ప్రభాతవార్త:



రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని మహబూబాబాద్ ఎమ్మెల్యే డా. భూక్య మురళి నాయక్ అన్నారు శనివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో సుమారు 76 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడారు రాష్ట్రంలో మునుపెన్నడు లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని గతంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం దోచుకోవడం దాచుకోవడం అన్న చందంగా భూకబ్జాలకు పాల్పడి ఆస్తులు పెంచుకున్నారని అన్నారు మండలంలో జరుగుతున్న భూముల రీ సర్వే కార్యక్రమంలో సంబంధిత గ్రామాల రైతులు అందుబాటులో ఉండి భూములను సరిచూసుకోవాలని సూచించారు ప్రతి కుటుంబానికి డిజిటల్ రేషన్ కార్డులతో పాటు సన్నబియ్యం ఇవ్వడం జరుగుతుందని మండల వ్యాప్తంగా 843 కొత్త ఆసరా పెన్షన్లు మంజూరు అయినట్లు వెల్లడించారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పులి వెంకన్న, తహసిల్దార్ చందా నరేష్, ఎంపీడీవో సింగారపు కుమార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎదల్ల యాదవ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు నాయిని సత్యపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుగులోత్ బాలాజీ నాయక్, గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, సర్పంచులు వీరన్న కరుణ కళ్యాణి రాధా చైతన్య ప్రశాంత్ బాలకృష్ణ పద్మ, నరసింహ,శ్రీనివాస్ సంధ్య, హేమలత జనార్దన్ రెడ్డి అశోక్ సోమన్న ఉష మాజీ సర్పంచులు ఎంపీటీసీలు ప్రజా ప్రతినిధులు లబ్ధిదారులు కార్యకర్తలు పాల్గొన్నారు

# అధికారులు ప్రజలకు జవాబుదారిగా ఉండాలి

## ఎమ్మెల్యే, డా. మురళి నాయక్

**నెల్లికుదురు అక్టోబర్ 03 ప్రభాతవార్త:** ప్రభుత్వ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ జవాబు దారిగా పనిచేయాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే డా. భూక్య మురళి నాయక్ అన్నారు శనివారం మండల కేంద్రంలో ఎంపీడీవో సింగారపు కుమార్ ఆధ్వర్యంలో జరిగిన సర్పంచులు, అధికారుల సమీక్ష సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు వర్షాభావం, విద్యుత్ ఉత్పత్తిలో కొరత కారణంగా రైతులకు విద్యుత్ సరఫరా లో ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు జాగ్రత్త వహించాలని రైతులు, ప్రజాప్రతినిధుల నుండి ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా ఉపేక్షించకుండా వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం సూపర్ ఎల్నినో వచ్చే అవకాశం ఉన్నందున రైతులు అధిక నీరు అవసరమయ్యే పంటలు వేయకుండా మార్కెట్లో డిమాండ్ ఉన్న పునాస పంటలు, పప్పు దినుసులు పండించి ఆదాయం పొందాలన్నారు గ్రామాల్లో ప్రజా సమస్యలపై సర్పంచులు అధికారులకు ఫోన్ చేసినప్పుడు ఎన్ని పనులు ఉన్నా వారికి సమాధానం ఇవ్వాల్సిందేనని స్పష్టం చేశారు. ఆనాటి మన్మోహన్ సింగ్ ప్రభుత్వం పేదల కొరకు ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టి 90 శాతం నిధులు కేంద్రం భరించి కేవలం 10 శాతం నిధులు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వానికి భారం వేయడం జరిగిందని అందుకు భిన్నంగా ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం వి బి జి రామ్ జి పథకాన్ని ప్రవేశపెట్టి కేవలం 60 శాతం నిధులు విడుదల చేస్తూ 40 శాతం నిధులను రాష్ట్ర ప్రభుత్వం పై భారం వేయడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. ఈ పథకంలో ఉన్న 377 పనులను వినియోగించుకోవాలని నేటికీ గ్రామపంచాయతీలు లేని గ్రామాలు నూతన భవనాల మంజూరి కొరకు దాతల ద్వారా భూమి విరాళం చేసినట్లయితే వాటి మంజూరికి కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ చందా నరేష్, మండల పరిషత్ సూపరిండెంట్ నర్సింగారావు, సిడిపిఓ రేష్మ, ఎంపిఓ వెంకటరమణ, ఐబీ డీఈ రామదాస్, ఏ ఈ సుష్మ, వైద్యాధికారి డా.రమ్య, ఫారెస్ట్ అధికారులు,ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ అరుణ్ కుమార్, గ్రిడ్డు, హౌసింగ్ ఏఈ లు, ఏపీఎం నరేంద్ర కుమార్, ఏపీవో మాదవి,ఏసిడిపిఓ విజయలక్ష్మి, సూపర్వైజర్లు జలగం సునీత,ఎన్ సరిత సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు






# డోర్నకల్ నియోజకవర్గంలో కార్యకర్తకు కష్టం వస్తే అండగా ఉండి ఆదుకుంటాం

## మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్

నర్సింహులపేట అక్టోబర్ 3 ప్రభాతవార్త



డోర్నకల్ నియోజకవర్గంలో కార్యకర్తకు కష్టం వస్తే అండగా ఉండి వారి కుటుంబాన్ని ఆదుకుంటానని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ కార్యకర్తలకు సూచించారు శనివారం మండలంలోని పెద్దనాగారం గ్రామానికి చెందిన చలిమల్ల ముత్తయ్య మృతిచెందనంతో వారి భౌతికయానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ నాయకులు రవీందర్ రెడ్డి లింగారెడ్డి కొమ్ము పుల్లయ్య వీరస్వామి రాములు దామోదర్ రెడ్డి శ్రీనివాస్ సోమయ్య ఉపసర్పంచ్ రవి తదితరులు పాల్గొన్నారు.



# చిన్నారులకు అక్షరాభ్యాసం చేపించిన ఎమ్మెల్యే

నెల్లికుదురు అక్టోబర్ 03 ప్రభాతవార్త :

మండలంలోని మదనతుర్తి గ్రామంలో ఐసీడీఎస్ నెల్లికుదురు సెక్టార్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న మహబూబాబాద్ ఎమ్మెల్యే డా. భూక్యా,మురళీ నాయక్ చిన్నారులను స్వయంగా తన ఒడిలో కూర్చోబెట్టుకుని అక్షరాభ్యాసం చేపించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ చిన్నారులకు ప్రభుత్వం అందిస్తున్న పోషకాలతో కూడిన ఆహారం అందించి రక్తహీనతకు గురి కాకుండా చూడాలని అధికారులకు సూచించారు ఇప్పపువ్వు లడ్డు లో ఉన్న ప్రాధాన్యత పూర్వీకుల అలవాట్లు వాటి ప్రయోజనాల గురించి చిన్నారుల తల్లిదండ్రులకు వివరించారు కిషోర బాలికలు సమతుల ఆహారం తీసుకోవాలని తెలిపారు. పోషకాలతో కూడిన ఆహారం, పరిశుభ్రత, ఆరోగ్యకర జీవనశైలి పెంపొందించుకోవాలని కోరారు. రోజువారి మెనూలో గుడ్లు, ఆకుకూరలు, పాలు, చిరు ధాన్యాలు, పండ్లు భాగం చేసుకోవాలని తెలిపారు. అలాగే అంగన్వాడీ కేంద్రంలో తొలిముద్ద ప్రోగ్రామ్ ద్వారా పిల్లలకి బ్రేక్ ఫాస్ట్ అందించడం జరుగుతుందని దానిని ఉపయోగించుకోవాలని సూచించారు అనంతరం గ్రామంలో బేతమల్ల ప్రీతం కుమార్ నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్బిఐ ఖాతాదారుల సేవా కేంద్రాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వడ్లకొండ రాధా యాకయ్య సిడిపిఓ రేష్మ తాహసిల్దార్ చందా నరేష్ ఎంపీడీవో సింగారపు కుమార్, సర్పంచ్ లు వీరన్న, కరుణ, ఏ సి డి పి ఓ విజయలక్షి ్మ,సూపర్ వైజర్ ఎన్ సరిత, క్లస్టర్ అంగన్వాడి టీచర్లు, ఆయాలు తల్లిదండ్రులు, చిన్నారులు గ్రామస్తులు పాల్గొన్నారు.



# కార్మిక సంఘాల ఆఫీసుల జోలికొస్తే ఊరుకోం: జేఏసీ హెచ్చరిక

## రోడ్డు విస్తరణ, వాణిజ్య భవనాల పేరుతో కూల్చివేత కుట్రలపై మండిపాటు

### నల్ల బ్యాడ్జీలతో గనులు, వర్క్‌షాప్‌లలో వినూత్న నిరసన సింగరేణి సీఎండీకి అధికారుల ద్వారా మెమోరాండం సమర్పణ

భూపాలపల్లి, అక్టోబర్ 3, ప్రభాతవార్త

సింగరేణి భూపాలపల్లి ఏరియాలో రోడ్డు విస్తరణ, మున్సిపల్ కమర్షియల్ కాంప్లెక్స్‌ల నిర్మాణం నెపంతో కార్మిక సంఘాల కార్యాలయాలను తొలగించేందుకు జరుగుతున్న ప్రయత్నాలపై జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. మున్సిపల్, సింగరేణి యాజమాన్యాల చర్యలను నిరసిస్తూ శనివారం భూపాలపల్లి ఏరియాలోని గనులు, వర్క్‌షాప్‌లలో కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి వినూత్న రీతిలో నిరసన తెలిపారు. అనంతరం ఏరియా అధికారుల ద్వారా సింగరేణి సంస్థ సీఎండీకి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జేఏసీ ప్రతినిధులు మాట్లాడుతూ… గతంలో సింగరేణి యాజమాన్యమే నామమాత్రపు అద్దె ప్రాతిపదికన లీజు ఒప్పందాల ద్వారా ఈ స్థలాలను కేటాయించిందని గుర్తుచేశారు. ఆయా స్థలాల్లో కార్మిక సంఘాలు తమ సొంత నిధులతో భవనాలు నిర్మించుకుని, వేలాది మంది కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తున్నాయని పేర్కొన్నారు.

### హక్కుల కేంద్రాలపై దాడి సరికాదు:

కార్మిక సంఘాల కార్యాలయాలు కేవలం భవనాలు మాత్రమే కావు అని, వేలాది మంది కార్మికుల హక్కులను పరిరక్షి ంచే వేదికలని నాయకులు స్పష్టం చేశారు. యాజమాన్యానికి, కార్మికులకు మధ్య పారిశ్రామిక సంబంధాలను మెరుగుపరచడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా, ప్రభావిత సంఘాలతో చర్చించకుండా, ప్రత్యామ్నాయ స్థలం లేదా నష్టపరిహారంపై స్పష్టత లేకుండా ఏకపక్షంగా కూల్చివేతలకు పూనుకోవడం చట్టవిరుద్ధమని మండిపడ్డారు.

### జేఏసీ ప్రధాన డిమాండ్లు:

కార్మిక సంఘాల కార్యాలయాల కూల్చివేత ప్రయత్నాలను తక్షణమే నిలిపివేయాలి. లీజు ఒప్పందాల నిబంధనలను యాజమాన్యం గౌరవించాలి. సింగరేణి యాజమాన్యం జోక్యం చేసుకుని ఆఫీసు భవనాలను పరిరక్షి ంచాలి. సంబంధిత అధికారులు, జేఏసీ ప్రతినిధులతో తక్షణమే సమావేశం ఏర్పాటు చేయాలి. ప్రజాప్రయోజనాల దృష్ట్యా కూల్చివేత అనివార్యమైతే, చట్టప్రకారం తగిన నష్టపరిహారంతో పాటు ప్రత్యామ్నాయ స్థలాన్ని కేటాయించాలి. కార్మికుల అభ్యంతరాలను పక్కనపెట్టి ఏకపక్షంగా ముందుకెళ్తే భవిష్యత్తులో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

### అన్ని గనుల్లో హోరెత్తిన నిరసనలు:

ఈ నిరసన కార్యక్రమంలో ఏరియాలోని వివిధ గనుల వద్ద జేఏసీ నాయకులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కేటీకే 1 ఇంక్లైన్: బిఎమ్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు అప్పాని శ్రీనివాస్, రాసాకట్ల నర్సింగరావు, ఒరం లక్ష్మణ్, టీబీజీకేఎస్ నాయకులు సదానందం, గాండ్ల మొగిలి, మహేష్ తదితరులు పాల్గొన్నారు. కేటీకే 5 ఇంక్లైన్: తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామర గట్టయ్య, బిఎమ్ఎస్ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు వెలబోయిన సుజేందర్, పని రమేష్ తదితరులు నాయకత్వం వహించారు. కేటీకే 6 ఇంక్లైన్: బిఎమ్ఎస్ నాయకులు పంద్రాల మల్లేష్, చిలక కనకయ్య, టీబీజీకేఎస్ నాయకులు బసనపల్లి కుమారస్వామి, వెంకట్రాజం పాల్గొన్నారు. కేటీకే 8 ఇంక్లైన్: బిఎమ్ఎస్ నాయకులు రేణుకుంట్ల మల్లయ్య, కాదారి శంకర్, టీబీజీకేఎస్ నాయకులు అవినాష్ రెడ్డి, చాకలి మురళి పాల్గొన్నారు. కేటీకే ఓసి 2: ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి మోటపలుకుల రమేష్, ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షుడు మధుకర్ రెడ్డి, టీబీజీకేఎస్ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ బడితల సమ్మయ్య, బీఎమ్ఎస్ నాయకుడు రఘుపతి రెడ్డి పాల్గొని నిరసన తెలిపారు. ఓసి 3 మైన్ వర్క్‌షాప్‌లు: కార్మిక నాయకులు మాలోత్ ప్రేమ్ సింగ్, పోగుల శ్రీనివాస్, కటకం శ్రీనివాస్, దాసరి ఒదెలు తదితరులు నల్ల బ్యాడ్జీలతో విధులు నిర్వహించారు. కార్మిక హక్కులు, భవనాల పరిరక్షణ కోసం అన్ని సంఘాలూ ఐక్యంగా పోరాడతాయని ఈ సందర్భంగా జేఏసీ స్పష్టం చేసింది.



# ఉచిత కంటి అద్దాల పంపిణీ

కొత్తగూడ, అక్టోబర్ 3, ప్రభాతవార్త



కొత్తగూడలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో కంటి అద్దాల అవసరాన్ని గుర్తించిన వారికి సర్పంచ్ మల్లెల భాగ్యమ్మ చేతుల మీదుగా కంటి అద్దాలను పంపిణీ చేశారు. గ్రామ పంచాయతీ పరిధిలో నాలుగు రోజుల క్రితం సూర్య కంటి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ ఎం మధు ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని నిర్వహించగా కంటి చూపు సమస్యలతో బాధపడుతున్న వారిని గుర్తించి ఉచితంగా అందజేసిన కంటి అద్దాలను శనివారం గ్రామపంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డుమెంబర్ కంగాల నాగేశ్వరావు, జిల్లా నాయకులు వీరనేని వెంకటేశ్వర్రావు, బోడ ఈర్య, మండల బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి యాదగిరి కిరణ్, పాకాల స్వామి పాల్గొన్నారు.

# ఇసుక లోడింగ్‌లో దోజర్ల వినియోగం...!

## పేద కూలీల పొట్ట కొడుతున్న ట్రాక్టర్ యజమానులు

## నిరుపేదల ఉపాధిని దెబ్బతీస్తున్న ఇసుక మాఫియాపై మానేం రాజబాబు మండిపాటు

కాటారం, అక్టోబర్ 3, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో ఇసుక ట్రాక్టర్ యజమానుల తీరు నిరుపేద కూలీల పొట్ట కొట్టేలా ఉందని బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కాటారం మండల ఇంచార్జి మానేం రాజబాబు తీవ్ర ఆరోపణలు చేశారు. మండలంలోని విలాసాగర్, దామరకుంట, గంగారం గ్రామపంచాయతీల పరిధిలోని మానేరు పరివాహక ప్రాంతాల నుంచి ఇసుక రవాణా జరుగుతోంది. ఇందిరమ్మ ఇళ్లు, ప్రభుత్వ భవనాల నిర్మాణాలకు తరలిస్తున్న ఈ ఇసుకను స్థానిక కూలీలతోనే లోడింగ్ చేయించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ దోజర్లు వాడకూడదని రెవెన్యూ, పోలీసు అధికారులు మరియు గ్రామ పెద్దలు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అయినప్పటికీ, ట్రాక్టర్ యజమానులు అధికారుల ఆదేశాలను బేఖాతరు చేస్తూ దోజర్లతో ఇసుక లోడింగ్ చేస్తుండటంతో స్థానిక కూలీలు తీవ్ర ఉపాధి కోల్పోతున్నారు. దసరా పండుగ వేళ పండుగ ఖర్చులకోసం ఎదురుచూస్తున్న నిరుపేద కూలీల కుటుంబాలు ఈ తీరువల్ల రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని రాజబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రెవెన్యూ, పోలీసు యంత్రాంగం స్పందించి, దోజర్ల వినియోగాన్ని అడ్డుకుని, స్థానిక కూలీల ద్వారానే ఇసుక లోడింగ్ జరిగేలా కఠిన చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ సోషల్ మీడియా ఇంచార్జ్ మానేం రాజబాబు డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలకు గ్రాడ్యుయేట్లు ఓటుతో సమాధానంచెప్పాలి

## - గ్రాడ్యుయేట్ జేఏసీ నేత లకావత్ నాగరాజు నాయక్

పాలకుర్తి, అక్టోబరు 3 ప్రభాతవార్త :

అర్హత కలిగిన పట్టభద్రులు వెంటనే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ల జాబితాలో తమపేరు నమోదు చేసుకోవాలని జనగామజిల్లా యువజన నాయకుడు, గ్రాడ్యుయేట్ జేఏసీ నేత లకావత్ నాగరాజు నాయక్ పిలుపునిచ్చారు.అధికారంలోకి వచ్చిన వందరోజుల్లో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని, నిరుద్యోగభృతి అందిస్తామని నిరుద్యోగ యువతను మోసంచేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి త్వరలో జరగనున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బుద్ధొ చెప్పాలని, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు నిరుద్యోగ యువత భవిష్యత్తుకు, పట్టభద్రుల ఆకాంక్షలకు సంబంధించిన ప్రజాతీర్పు అని, తమఓటు హక్కును వినియోగించుకోవడం ద్వారా ప్రభుత్వాన్ని ప్రశ్నించే అవకాశం పట్టభద్రులకు ఉందని, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటువేయాలంటే ముందుగా ఓటర్ల జాబితాలో పేరునమోదు చేసుకోవడం అత్యంత ముఖ్యమని, అర్హత కలిగిన పట్టభద్రులు చివరితేదీ నవంబర్ 6వ తేదీలోపు తమపేర్లను నమోదు చేసుకోవాలని కోరారు.

# గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

# భీమునిపాదం వద్ద సందర్శకులకు అవగాహన

గూడూరు, అక్టోబర్ 3, ప్రభాతవార్త




వన్యప్రాణి సంరక్షణ వారోత్సవాలలో భాగంగా మూడవరోజు శనివారం కూడా అటవీ అధికారులు కార్యక్రమాలు చేపట్టారు. ఈ మేరకు మండలంలోని సీతానగరం శివారు కొమ్ములవంచ అటవీ ప్రాంతంలో ఉన్న భీముని పాదం జలపాతం వద్ద సందర్శకులను కలిసిన అటవీ అధికారులు వారికి అడవులు, వన్యప్రాణుల సంరక్షణ గురించి అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో బీట్ అధికారి సుగుణ, ఐడిసి సిబ్బంది నరేష్, సురేష్, విజయ్, మోహన్ పాల్గొన్నారు.

# జీవ నియంత్రణ పద్ధతులు పాటించాలి

కొత్తగూడ, అక్టోబర్ 3, ప్రభాతవార్త




జీవన ఎరువులను వాడి, జీవ నియంత్రణ పద్ధతులు పాటించాలని మండల వ్యవసాయ అధికారి జక్కుల ఉదయ్ కుమార్ సూచించారు. మండలం లోని మైలారం తండా లో శనివారం రైతులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమం తో పాటుగా పంట సందర్శన చేశారు. ఆయన మాట్లాడుతూ రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి, పర్యావరణహిత వ్యవసాయ పద్ధతులను పాటించడం ద్వారా పంటల సాగు వ్యయాన్ని తగ్గించుకోవచ్చని, జీవన ఎరువుల వినియోగంతో నేల సారాన్ని పెంపొందించడంతో పాటు పంటలకు అవసరమైన పోషకాలు సమృద్ధిగా అందుతాయని,పంటలను ఆశించే చీడపీడలను నియంత్రించేందుకు జీవ నియంత్రణ పద్ధతులను అవలంబించాలని సూచించారు. వ్యవసాయ అధికారి లసూచనలు పాటిస్తూ శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఇఓ లు రాజు, యస్వంత్, రైతులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి సాయం

కొత్తగూడ, అక్టోబర్ 3, ప్రభాతవార్త

మండలంలోని ఓటాయి గ్రామానికి చెందిన దాడి ఐలయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆర్థిక సహాయం అందించారు. కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు బానోత్ రూప్ సింగ్, రూరల్ డెవలప్మెంట్ డైరెక్టర్ చల్లా నారాయణరెడ్డి, వజ్జ సారయ్య, బోడ ఈర్యా, పెండ్యాల సారంగపాణి, ఎరుకల రాజ్ కుమార్, శతకోటి మల్లేష్, తగిడి వసంతరావు, గట్టి నాగరాజు, మడిపెల్లి రవీందర్, ల్యాదల్ల సోమనర్సు, సేవ్య , వంగాల బిక్షం, మాలోత్ మోహన్, కుమార్ పాల్గొన్నారు.



# మల్లంపల్లి అభివృద్ధిలో శ్యామ్ రావు మార్క్...





మల్లంపల్లి అభివృద్ధికి నిధుల వరద....

సీసీ రోడ్లు.. రూ.1.70 కోట్లతో ఎంపీడీవో భవనం...

తాగునీరు, బోర్లకు భారీగా నిధులు...

సర్పంచ్ ల్యాద శ్యామ్ రావు చొరవతో అభివృద్ధి పరుగులు..

పారిశుధ్యం ... ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి...

**మల్లంపల్లి,ప్రభాతవార్త:**

ములుగు జిల్లాలో చిట్టచివరి మండలం గా ఏర్పడిన అతి చిన్న మండలం జీడి మల్లంపల్లి మండలం. జెడి మల్లంపల్లి మండల కేంద్రంగా ఉన్న మల్లంపల్లి గ్రామపంచాయతీ 2025 సర్పంచ్ ఎన్నికలలో సర్పంచిగా గెలుపొందిన ల్యాద శ్యామ్ రావు మల్లంపల్లి అభివృద్ధిలో తరదైన మార్క్ వేసుకుంటూ ముందుకు సాగుతున్నాడు. ఎన్నికల తర్వాత మల్లంపల్లి అభివృద్ధికి ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించింది. గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తూ సీసీ రోడ్లు, తాగునీరు, బోర్లు, చెరువు అభివృద్ధి, ప్రభుత్వ భవనాలు, ఇందిరమ్మ ఇళ్లు, వ్యవసాయ వసతులు, పారిశుధ్యం తదితర పనులకు నిధులు మంజూరు చేశారు.మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో నియోజక వర్గంలోనే మల్లంపల్లి కి భారీగా నిధులు కేటాయించడంతో అభివృద్ధి పథంలో ముందుకు దూసుకెళ్తుంది.

**రోడ్లకు,తాగునీటికి ప్రాధాన్యం.....**

మండల కేంద్రమైన మల్లంపల్లి లో వివిధ వార్డుల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించింది. పలు ప్రాంతాల్లో రహదారుల సమస్యలు నెలకొన్న నేపథ్యంలో ఈ నిధులతో రోడ్ల నిర్మాణం చేపట్టనున్నారు. దీంతో వర్షాకాలంలో రాకపోకలకు ఎదురవుతున్న ఇబ్బందులు తొలగే అవకాశం ఉంది.అలాగే గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి కూడా ప్రభుత్వం నిధులు కేటాయించింది. తాగునీటి పనులకు రూ.7 లక్షలు, చేతిపంపుల మరమ్మతులకు రూ.2 లక్షలు, బోర్ల మరమ్మతులకు రూ.4 లక్షలు కేటాయించినట్లు సమాచారం. హుమ్మాయినగర్, మంచినీళ్లపల్లి, బీరన్న ఆలయం, శ్మశానవాటిక, వడ్డెర సంఘం ప్రాంతాల్లో కొత్త బోర్ల ఏర్పాటుకు రూ.10 లక్షలు ప్రతిపాదించారు. బోర్‌వెల్, నీటి సరఫరా సంబంధిత పనులకు మరో రూ.30 లక్షలు, అదనపు పనులకు రూ.5 లక్షలు మంజూరు చేశారు. .

**చెరువు అభివృద్ధికి ప్రత్యేక కృషి....**

గ్రామంలోని చెరువు అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టేందుకు అధికారులు, గ్రామపంచాయతీ పాలకవర్గం దృష్టి సారించింది. ఇందులో భాగంగా చెరువు అభివృద్ధి పనుల కోసం రూ.11.50 లక్షల నిధులతో ప్రతిపాదనలు సిద్ధం చేశారు. చెరువును అభివృద్ధి చేయడం ద్వారా నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడంతో పాటు వర్షాకాలంలో వచ్చే నీటిని మరింత సమర్థంగా నిల్వ చేసుకునే అవకాశం ఏర్పడనుంది. ప్రస్తుతం చెరువులో పేరుకుపోయిన పూడిక, నీటి నిల్వకు ఇబ్బందులు కలిగించే ఇతర సమస్యలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి పనులు చేపట్టాలని ప్రతిపాదించారు. చెరువు అభివృద్ధి పూర్తయితే వర్షపు నీరు వృథాగా వెళ్లకుండా నిల్వ చేసుకునేందుకు వీలవుతుంది. దీంతో భూగర్భ జలాలు కూడా మెరుగుపడే అవకాశం ఉండటంతో పాటు పరిసర ప్రాంతాల్లోని వ్యవసాయ భూములకు నీటి లభ్యత పెరగనుంది. చెరువు అభివృద్ధి పనులు పూర్తయితే గ్రామ ప్రజలకు, రైతులకు దీర్ఘకాలికంగా ప్రయోజనం చేకూరనుంది.అలాగే ఎంపీడీవో భవనానికి రూ.1.70 కోట్లు,వీఓ భవనాలు, మహిళా సమాఖ్య భవనాల నిర్మాణానికి రూ.30 లక్షలు,ఇందిరమ్మ ఇళ్లకు రూ.1.50 కోట్ల నిధులు,వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించేందుకు రెండు ఫార్మ్ పాండ్ల నిర్మాణానికి రూ.3.60 లక్షలను కేటాయించి అభివృద్ధికి పునాది వేశారు.

**పారిశుధ్యం.. ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి....**

గ్రామంలో పారిశుధ్య నిర్వహణను మెరుగుపరచడంతో పాటు ప్రజలకు మెరుగైన ప్రాథమిక ఆరోగ్య సేవలు అందించేందుకు సర్పంచ్ ల్యాద శ్యామ్‌రావు ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా పారిశుధ్య సిబ్బందికి డ్రెస్, యూనిఫాం, రక్షణ సామగ్రి, విధి నిర్వహణకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రతిపాదనలు చేసినట్లు తెలిపారు. అలాగే ఆశా కార్యకర్తలకు అవసరమైన పరికరాలు, ఇతర వసతులు సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. సిబ్బందికి అవసరమైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తే పారిశుధ్య నిర్వహణ మరింత పటిష్టం కావడంతో పాటు గ్రామస్థులకు ప్రాథమిక ఆరోగ్య సేవలు మెరుగ్గా అందే అవకాశం ఉందనీ బావిస్తున్నారు.

# రాష్ట్ర స్థాయి కబడ్డీకి గ్రీన్‌వుడ్ విద్యార్థిని..

జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ..

మహాదేవపూర్, అక్టోబర్ 3, ప్రభాతవార్త



మహదేవపూర్ మండలం గ్రీన్‌వుడ్ కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థిని జీడి జాగృతి, రాష్ట్ర స్థాయి సబ్‌జూనియర్ కబడ్డీ పోటీలకు ఎంపికైంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో జాగృతి, ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించింది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో ఆమె పాల్గొననుంది. ఈ సందర్భంగా జాగృతిని పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ చీర్ల శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ ఆకుతోట రాజ్‌కుమార్, ఉపాధ్యాయ బృందం సత్కరించి అభినందించారు. కరస్పాండెంట్ మాట్లాడుతూ.. క్రమశిక్షణ, నిరంతర శ్రమ, క్రీడల పట్ల అంకితభావంతో జాగృతి ఈ స్థాయికి చేరుకుందని తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. విద్యార్థుల్లోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడమే పాఠశాల లక్ష్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని జాగృతికి అభినందనలు తెలిపారు.

# మూడుచెక్కలపల్లి ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన ఐటిడిఏ పీవో



**నల్లబెల్లి, అక్టోబర్ 3, ప్రభాతవార్త:**

మండలంలోని మూడుచెక్కలపల్లి ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలను ఐటిడిఏ పీవో లెనిన్ వత్సల్‌టోప్పో శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.తరగతి గదులు, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, పాఠశాల పరిసరాల పరిశుభ్రత, పచ్చదనం, భోజన వసతులు, మెనూ అమలు తదితర అంశాలను పరిశీలించారు. విద్యా ప్రమాణాలకు సంబంధించిన అంశాలపై పాఠశాల సిబ్బందితో సమగ్రంగా వివరాలు తెలుసుకున్నారు. అలాగే పాఠశాలలోని లైబ్రరీ, సైన్స్ ల్యాబొరేటరీలను పరిశీలించి, విద్యార్థులకు అందుబాటులో ఉన్న విద్యా వనరులను సద్వినియోగం చేసుకునేలా చేస్తున్న కృషిని అభినందించారు. ముఖ్యంగా 10వ తరగతి విద్యార్థులతో పీఓ స్వయంగా తరగతి గదిలో మాట్లాడి, వారి విద్యాభ్యాసం, చదువులో ఎదురవుతున్న సమస్యలు, అవసరాలు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల నుంచే నేరుగా సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి అవసరమైన సూచనలు చేశారు. విద్యార్థులు తమకు ఎదురయ్యే సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని, పాఠశాలలో అందుబాటులో ఉన్న అన్ని సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. క్రమశిక్షణతో, పట్టుదలతో చదివి ఉత్తమ విద్యా ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిటిడివో ఏ.నారాయణ రెడ్డి, ఏసీఎంవో ఎం. శ్రీనివాస్, స్పోర్ట్స్ ఆఫీసర్ బి. దేవుల, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.రామయ్య, డిప్యూటీ వార్డెన్ వీరమ్మ, ఉపాధ్యాయులు,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రపంచ వారసత్వ రామప్ప శిల్పవైభవానికి విదేశీ ప్రతినిధుల ప్రశంసలు





కాకతీయుల నిర్మాణ పరిజ్ఞానం అద్భుతమని కొనియాడిన బృందం.

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :**

ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప దేవాలయ శిల్పవైభవంపై విదేశీ ప్రతినిధులు ప్రశంసల జల్లు కురిపించారు. కాకతీయుల నిర్మాణ పరిజ్ఞానం, శిల్పుల కళానైపుణ్యం అద్భుతమని కొనియాడారు. అంతర్జాతీయ శిక్షణ కార్యక్రమంలో భాగంగా 18 దేశాలకు చెందిన 28 మంది విదేశీ అధికారులు, పాత్రికేయులతో కూడిన బృందం శనివారం ములుగు జిల్లాలోని పాలంపేట గ్రామంలో గల యునెస్కో ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని సందర్శించింది.

కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని భారత సాంకేతిక, ఆర్థిక సహకార కార్యక్రమం కింద హైదరాబాద్‌లోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ రెండు వారాల సామర్థ్య వికాస శిక్షణను నిర్వహిస్తోంది. సెప్టెంబర్ 28 నుంచి అక్టోబర్ 10 వరకు జరుగుతున్న ఈ ప్రత్యేక శిక్షణలో భాగంగా ప్రతినిధుల బృందం అధ్యయన పర్యటన చేపట్టింది. అల్జీరియా, భూటాన్, కాంబోడియా, ఈక్వడార్, ఫిజీ, ఘనా, లైబీరియా, మాల్దీవులు, మారిషస్, మొజాంబిక్, సీషెల్స్, సియెర్రా లియోన్, శ్రీలంక, టోగో, ఉజ్బెకిస్తాన్, వియత్నాం, జాంబియా, జింబాబ్వే దేశాలకు చెందిన అధికారులు, పాత్రికేయులు ఈ బృందంలో ఉన్నారు.

రామప్ప దేవాలయ సందర్శన సందర్భంగా ఆలయ విశిష్టత, ప్రపంచ వారసత్వ గుర్తింపు ప్రాధాన్యం, శిల్పుల నైపుణ్యం, నిర్మాణ పద్ధతులను ఆలయ గైడ్ విదేశీ ప్రతినిధులకు వివరించారు. భూకంపాలను తట్టుకునేలా ఇసుక పునాది సాంకేతికతను వినియోగించడం, ఆలయ గోపుర నిర్మాణంలో బరువును తగ్గించేందుకు నీటిపై తేలే తేలికపాటి ఇటుకలను ఉపయోగించడం వంటి కాకతీయుల నిర్మాణ పరిజ్ఞానం బృంద సభ్యులను ఆశ్చర్యానికి గురిచేసింది. నల్లరాతిపై సున్నితమైన నగిషీలతో చెక్కిన నిలువెత్తు శిల్పాలను, నాట్య భంగిమలతో కూడిన శిల్పాలను ఆసక్తిగా తిలకించారు. సూది బెజ్జం దూరేంత సన్నని రంధ్రాలు కలిగిన శిల్పకళను ఆసక్తిగా తిలకించారు. సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు వెలుగు మారినా గర్భగుడిలోని శివలింగంపై ఒకే విధంగా వెలుగు పడేలా చేసిన కాకతీయుల ఖగోళ, వాస్తు నైపుణ్యాన్ని కొనియాడారు. ప్రతి శిల్పం ఆనాటి శిల్పుల ప్రతిభను, భారతీయ సంస్కృతి వైభవాన్ని భావితరాలకు చాటిచెప్పేలా ఉందని ప్రశంసించారు. కాకతీయుల సాంకేతిక పరిజ్ఞానం, నిర్మాణ శైలి, కళానైపుణ్యం అద్భుతమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పర్యటన సమన్వయ అధికారి, జిల్లా పౌర సంబంధాల అధికారి రఫిక్, పర్యాటక సమన్వయ అధికారి ధర్మా నాయక్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**

మహబూబాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణం,మండలానికి చెందిన 46మంది కళ్యాణలక్ష్మి,షాదీముబారక్ లబ్ధిదారులకు రూ 46,05,336/ విలువగల చెక్కులను శనివారం ఎమ్మెల్యే డా.మురళీ నాయక్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వాల నాయకులు రాజకీయ కక్ష సాధింపుతో అర్హులైన లబ్ధిదారులకు పథకాలను అడ్డుకున్నారని అన్నారు, రానున్న కాలంలో పేదల కోసం మరిన్ని కార్యక్రమాలు చేపడతామని కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ ప్రజల కండ్లల్లో ఆనందం చూడడమే ప్రధాన లక్ష్యం అన్నారు. గత పాలకుల నిర్లక్ష్యపు పాలన వల్ల రాష్ట్ర ఖజానా భారీగా దెబ్బ తినటంతో తులం బంగారం అందించలేక పోతున్నామని వారి దోపిడీని ఎండగట్టి పారదర్శక పాలన అందిస్తామన్నారు. నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసం తాము పని చేస్తున్నామని, మహిళల సంక్షేమం రేవంత్ రెడ్డి నాయకత్వం లోని ప్రభుత్వం ఉచిత బస్సు సౌకర్యంతో పాటు 500 కే సిలిండర్ పంపిణీ, 200యూనిట్ల విద్యుత్ సరఫరా పథకాలను దిగ్విజయంగా పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు.ప్రజలు ఎప్పుడైనా సమస్యలను వివరించేందుకు తమ కార్యాలయం వేదికగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో, మున్సిపల్ చైర్మన్ గూగులోత్ జ్యోతి, జిల్లా నాయకులు, కౌన్సిలర్లు కార్యకర్తలు, లబ్ధిదారులు,అధికారులు, పార్టీ ముఖ్యనాయకులు, పాల్గొన్నారు.

## యాసంగిలో తక్కువ నీటితో పండే పంటలు వేయాలి: తుమ్మల

**బయ్యారం,ప్రభాతవార్త,అక్టోబర్3:**



ఎల్‌నినో ప్రభావంతో నీటి కొరత ఏర్పడిన సందర్భన్ యాసంగిలో స్వల్పకాలిక,తక్కువ నీటితో ఎక్కువ ంాబడినిచ్చే వవ్పుధాన్యాలు, నూనెగింజల వైపు రైతులు మళ్లాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు సూచించారు.రైతు నేస్తం 109వ ఎపిసోడ్ సందర్భంగా ఆయన మాట్లాడిన ప్రసంగాన్ని బయ్యారం రైతు వేదికలోని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల వ్యవసాయ అధికారి కే.రాజు ఆధ్వర్యంలో రైతులు వీక్షి ంచారు.ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ బండారి మల్లయ్య, సర్పంచ్ మాలోత్ పార్వతి,ఆత్మా కమిటీ సభ్యుడు ఎన్.అమృత రెడ్డి, ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

## ఆరుతడి పంటలసాగుపై అవగాహన

**మహబూబాబాద్ రూరల్,అక్టోబర్3,ప్రభాతవార్త:**



ఎల్‌నినో ప్రభావంతో జిల్లా లోని రైతులకు ఆరుతడి పంటల సాగుపై శనివారం మహబూబాబాద్ మండలంలోని రైతు వేదిక కార్యాలయంలో రైతులకు జిల్లా వ్యవసాయ అధికారి విజయ్‌చంద్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం ఎల్ నినో ప్రభావం వల్ల యాసంగిలో వర్షపాతం తక్కువగా ఉంటుందని,వర్షాభావ పరిస్థితులు వచ్చే అవకాశం ఉన్నందున రైతులు వరి పంట సాగు తగ్గించి ఆరుతడి పంటలైన పెసర,మినుము,వేరుశనగ,సోయా,మొక్కజొన్న పంటలు వేయాలని రైతులకు సూచించారు.వర్షాలు లేని కారణంగా భూ గర్భ జలాలు తగ్గుతున్నాయని రైతులు ముందస్తుగా వరి పంట విస్తీర్ణం తగ్గించాలని తెలిపారు. అనంతరం వ్యవసాయ శాఖ ద్వారా అందజేస్తున్న సబ్సిడీ విత్తనాలు వాటి వివరాలు రైతులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ డివిజన్ ఏడిఏ శ్రీనివాసరావు, మండల వ్యవసాయ అధికారి తిరుపతిరెడ్డి,ఏవో టెక్నికల్ బి.రాంజీ,కార్తీక్,ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

# చిన్న నిర్లక్ష్యం పెద్ద మూల్యం

**-ప్రధాన కుడళ్ళు,మలుపుల వద్ద లేని స్పీడ్ బ్రేకర్లు**

**-ఆర్ అండ్ బి అధికారుల అలసత్వం**

**-ప్రమాదకరంగా రైల్వే అండర్, ఫ్లై ఓవర్ బ్రిడ్జి**

**మహబూబాబాద్ టౌన్,అక్టోబర్3,ప్రభాతవార్త:**



మానుకోట పట్టంలో చిన్న నిర్లక్ష్యాలకు పెద్ద మూల్యాన్ని చెల్లించాల్సి వస్తోందని జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి,మహబూబాబాద్ రోటరీక్లబ్ జనరల్ సెక్రెటరీ శంతన్ రామరాజు ఒక ప్రకటనలో నిరసన వ్యక్తం చేశారు. శనివారం ఆయన మాట్లాడుతఊ గత రెండురోజుల క్రితం ఎస్పీ ఆఫీస్ రోడ్ వద్ద ద్విచక్ర వాహనం ఢీకొని పన్నెండేండ్ల బాలుడు మృతి చెందడం బాధకరమని దీనికి కారణం ఆ ప్రాంతంలో స్పీడ్ బ్రేకర్లు లేక పోవడమేనని అన్నారు.ముడుకొట్ల సెంటర్,ముత్యాలమ్మ సెంటర్, సర్వేపల్లి రాదాకృష్ణ సెంటర్‌తో పాటు ఏరియా ఆసుపత్రి దగ్గర స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చెయ్యాలని డిమాండ్ చేశారు.సర్వేపల్లి సెంటర్లో ఓయువకుడు మృతి చెందిన విషయం తెలిసిందే అన్నాడు.ప్రమాదాలకు ఆస్కారం లేని నెహ్రూసెంటర్లో సైతం గతంలో ఒక రేషన్ డీలర్ మృతి చెందిన విషాద ఘటన పట్టణ ప్రజలు మరచిపోలేదన్నాడు.అండర్ బ్రిడ్జి ఎక్కువ ఏటవాలుగా లోతుగా ఉండడంతో ద్విచక్ర వాహనాలు, భారీ వాహనాలపై డ్రైవర్లు నియంత్రణ కోల్పోయి ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈమధ్యనే ఓమహిళ ప్రాణాలు కొల్పోయిందన్నారు.అదేవిదంగా పూలే జంక్షన్లో ఫ్లైఓవర్ బ్రిడ్జి నుండి వేగంగా వాహనాలు రావడంతో ప్రమాదాలు జాతుగుతున్నాయన్నారు. రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి రెండు చివరలను తలాతోక లేని విధంగా నిర్మించడంతో ప్రమాదాలు నిత్యకృత్యమాయ్యాన్నారు. కురవి రోడ్ వైపు అయితే పెద్ద వాహనాలు, బస్సులు బ్రిడ్జి ఎక్కాలన్నా దిగాలన్నా సర్కస్ ఫీట్లు చేస్తున్నాయని తెలిపారు.పట్టణంలో ఆర్ అండ్ బి అధికారులు ఏర్పాటు చేస్తున్న స్పీడ్ బ్రేకర్లు మానుకోట యువ బైక్ రైడర్లను , పెద్ద వాహనదారులను నియంత్రించ లేక పోతున్నాయని వాపోయారు. పై మూడు ప్రమాదాల్లో స్పీడ్ బ్రేకర్లు లేక భారీ వాహనాలు వేగంతో ఢీ కొట్టిన సందర్భంలోనే ముగ్గురి ప్రాణాలు గాలిలో కలిసి పోయాయని తీవ్ర ఆవేదన వెలిబుచ్చారు.వీటికి తోడు పట్టణంలోని చాలా చోట్ల రోడ్డు మధ్యలో వాటర్ పైపుల వాల్స్ కోసం కోసం తీసిన గుంతలు ప్రమాదలను పెంచుతున్నాయన్నారు.సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వీడి ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాడు.

## మానుకోటకు చేరుకున్న సేవా సంకల్పయాత్ర

**మహబూబాబాద్ టౌన్,సెప్టెంబర్3,ప్రభాతవార్త:**



నరేందర మెడీ ప్రజాసేవలో 25వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విద్య,ఐటి శాఖ మాత్యులు శ్రీనారా లోకేశ్ ఆదేశాల మేరకు తెలుగు యువత,టీఎన్ఎస్ఎఫ్ నాయకులు తిరుపతి అలపిరి నుండి వారణాసికి సేవా సంకల్పయాత్ర పేరుతో చేపట్టిన బైక్ యాత్ర నాల్గవ రోజు శనివారం మహబూబాబాద్ పార్లమెంట్‌లో ఉదయం భద్రాచలం సీతారామ చంద్ర స్వామి వారిని దర్శించుకోని యాత్ర ప్రారంబించి ఇల్లందు పట్టణం గుండా మహబూబాబాద్ పట్టణాని చెరుకోగా మహబూబాబాద్ పార్లమెంట్ కన్వీనర్ కోండపల్లి రామచందర్ రావు ఆధ్వర్యంలో టిడిపి నాయకులు,బిజెపి యవమోర్చ నాయకులు మహేశ్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం సాప్ చైర్మన్ రవి నాయుడు, ఏపిఎంఆర్‌డిపి చైర్మన్ ప్రణవ్ గోపాల్, తెలంగాణ టిడిపి రాష్ట్ర యువ నాయకులు పోగాకు జయరామ్,ఐటిడిపి నాయకులు, విజయవాడ కనకదుర్గబోర్డు సభ్యులు హరికృష్ణతో కలిసి ఘనంగా స్వాగతం పలికి మహబూబాబాద్ పట్టణంలో బారి బైక్ ర్యాలి నిర్వహించారు. అనంతరం నర్సంపెట బయలు దేరివెళ్లారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి సుతారపు వెంకటనారాయణ,పిట్టల రాము,ప్రెమ్ చంద్ వ్యాస్, కట్ల వెంకన్న,దొంతు నరేశ్,కోటేశ్వర్ రావు,శ్రీహరి,నాయకులు రామాచారి,శ్రీను,లక్ష్మయ్య,గుంజె వెంకన్న,దామెదర్,సురేశ్,బిజెపి నాయకులు పాల్గోన్నారు.

# మహబూబాబాద్ మాన్యత లయన్స్ క్లబ్ ఏర్పాటు

**-నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవం**

**మహబూబాబాద్‌టౌన్,అక్టోబర్3,ప్రభాతవార**



లయన్స్ ఇంటర్నేషనల్ 320 ఎఫ్ జిల్లా రీజియన్ 5 మహబూబబాద్ పట్టణం లో లయన్స్ క్లబ్ మహబూబాబాద్ వారు నూతనంగా విస్తరించిన మహబూబాబాద్ మాన్యత క్లబ్ చార్టర్ ప్రెసెంటేషన్,కార్యవర్గ ప్రమాణ స్వీకాత్స వం స్థానిక పిఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జిల్లా గవర్నర్ లయన్ నరహరి సుధాకర్ రెడ్డి హాజరుకాగా ఇన్స టాలేషన్ ఆఫీసర్‌గా లయన్ రేవూరి రమణారెడ్డి,రీజియన్ అడ్వైజర్ పీడీజీ లయన్స్ తమ్మెర లక్ష్మి నరసింహారావు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్‌గా లయన్ వేలూరి శ్యామలదేవి కార్యదర్శిగా లయన్స్ బండి.అరుణ, కోశాధికారిగా పరకాల కళావతి,ఇతర కార్యవర్గం ప్రమాణస్వీకారం చేసారు.లయన్ డాక్టర్ వేలూరి శారద ఎక్స టెన్షన్ చైర్మన్‌తో పాటుగా లయన్ డాక్టర్ నాగవాణి,శ్రీనివాస్ క్లబ్ అధ్యక్షులు, లయన్ కొండపల్లి కరుణాకర్ రెడ్డి, సెక్రటరీ పారుపల్లి రమేష్ బాబు,నూతనంగా ఎన్నికైన రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్, లయన్ మాధవపెద్ది వెంకటరెడ్డి, సీనియర్ లయన్స్ పరకాల శ్రీనివాస రెడ్డి, కొండపల్లి కేశవరావు,బవిరిశెట్టి నాగేశ్వరరావు,పరకాల రవీందర్ రెడ్డి,పమ్మి సనాతన చారి, మాలె కాశీనాథ్, వి. ఏకాంబరం,సాదుల సురేష్ బాబు, మాన్యత క్లబ్ ఇతర బాద్యులు పరకాల ఉషా, పరకాల లక్ష్మి,రావుల విజయశ్రీ, కె.లలితలతో పాటు లయన్ సభ్యులు నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు అందజేశారు.

## పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో సత్తా చాటిన ఏ.ఆర్. డీఎస్పీలు

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**



తెలంగాణ పోలీస్ అకాడమీ హైదరాబాద్‌లో నిర్వ హించిన 5వ తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో టెన్నిస్ పోటీల్లో జిల్లా పోలీసు కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఏ.ఆర్. డీఎస్పీలు శ్రీనివాస్,విజయ్ ప్రతాప్ ప్రతిభ కనబరిచి ఒక బంగారు,రెండు రజత పతకాలు సాధించారు. సెప్టెంబర్ 27 నుంచి 30 వరకు నిర్వహించిన ఈ క్రీడా పోటీల్లో టెన్నిస్ విభాగంలో డబుల్స్‌లో బంగారు పతకం, ఓపెన్ సింగిల్స్‌లో రజత పతకం, ఓపెన్ డబుల్స్‌లో రజత పతకం సాధించారు. పతకాలు సాధించిన ఏ.ఆర్. డీఎస్పీలు శ్రీనివాస్, విజయ్ ప్రతాప్ శనివారం ఎస్పీ డా.శబరీష్‌ను కలిశారు. డీఎస్పీలను ఎస్పీ అభినందించారు. పోలీసు విధులను సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరచి జిల్లా పోలీసు శాఖకు గౌరవం తీసుకురావడం అభినందనీయమని పేర్కొన్నారు. పోలీసు సిబ్బంది విధి నిర్వహణతో పాటు శారీరక దారుఢ్యం, క్రీడా నైపుణ్యాలను పెంపొందించకోవాలని సూచించారు. క్రీడల్లో మరింతగా రాణిస్తూ భవిష్యత్తులో విజయాలు సాధించాలన్నారు.